Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:108

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 10, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## నేతల తలరాతలు మార్చేది మహిళా ఓటే!



3లో..

## వైద్య వ్యవస్థను బలోపేతం చేశాం

- దవాఖానల్లో డెలివరీల సంఖ్య పెరిగింది
- భూమికి బరువు అయ్యేంత పంట పండుతుంది
- మంత్రి హరీశ్ రావు కీలక ప్రకటన



సిద్ధిపేట,అక్టోబర్9 : కేసీఆర్ మాట అంటే తప్పదు, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని మంత్రి హరీశ్ రావు అన్నారు. కొందరి నాలుకకు నరం లేదనీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు. సిద్ధిపేట: కేసీఆర్ మాట అంటే తప్పదు, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని మంత్రి హరీశ్ రావు అన్నారు. కొందరి నాలుకకు నరం లేదనీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు. పొరపాటున రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెడితే.. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టేనని విమర్శించారు. సిద్ధిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో స్వయం ఉపాధి శిక్షణ పొందే మహిళా ప్రాంగణం, వృద్ధాశ్రమం, జిల్లా మహిళా సమాఖ్య భవనాలను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వైద్య వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీల సంఖ్య పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో భూమికి బరువు అయ్యేంత పంట పండుతున్నదని చెప్పారు. గతంలో ఎరువుల బస్తా కోసం చెప్పులను క్యూలైన్‌లో పెట్టేవారని, ఇప్పుడు ప్రభుత్వం తగినంత యూరియాను అందుబాటులో ఉంచుతున్నదని చెప్పారు. గతంలో మనం ఇతర ప్రాంతాలకు కూలీకి వెళ్లేవాళ్లమని, ఇప్పుడు పక్క రాష్ట్రాల వారికి కూలీ ఇచ్చే పరిస్థితికి వచ్చామన్నారు. వీఏఓలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఉద్యోగస్తులతోపాటు పీఆర్సీ కల్పించామని తెలిపారు. బీజేపీ గ్యాస్ ధరను అడ్డగోలుగా పెంచిందని, దాన్ని తగ్గించాడనికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఏ పథకం అయినా మహిళ పేరుతో పెడితే సద్వినియోగం అవుతుందని, అందుకే మహిళల పేరుట కేసీఆర్ పథకాలు అమలుచేస్తున్నారని వెల్లడించారు.క్షనికావేశంలో మహిళలు ప్రాణాపాయ నిర్ణయాలు తీసుకోవద్దని భరోసా, సఖి కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. 120 మంది ఉండేలా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మించామన్నారు. బాల రక్ష భవన్‌లో 6 ఏండ్ల నుంచి 18 ఏండ్ల ఆడపిల్లలకు రక్షణ ఇస్తారని చెప్పారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు శిశుగ్రహ కేంద్రంలో రక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పెండ్లికి కల్యాణ లక్ష్మి ద్వారా రూ.లక్ష అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలేవీ ఇలా ఇవ్వలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇచ్చే 2016 పింఛన్ వల్ల వయోవృద్ధులకు కొంత ఉపశమనం కలిగిందని చెప్పారు. వయోవృద్ధులను వృద్ధాశ్రమంలో కన్న తల్లిదండ్రుల వలె చూసుకుంటామని తెలిపారు. నూతన జిల్లాలలోనే మొదటి జిల్లా సమాఖ్య భవనం సిద్దిపేటలోనే ఉందన్నారు.

## ఎన్నికల ప్రచారానికి బీఆర్ఎస్ సన్నద్ధం


- ఈ నెల 15న బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల!
- అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల మేనిఫెస్టో
- అభ్యర్థులకు బీ ఫారాలను అందజేసే అవకాశం
- అన్ని వర్గాలను ఆకర్షించేలా పలు హామీలు ఉండే అవకాశం
- 15 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన ప్రారంభం
- 16న జనగామ, భువనగిరిలో సభలు
- 17న సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాలో సభలు
- ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించనున్న గులాబీ బాస్



హైదరాబాద్,అక్టోబర్9: రాష్ట్రంలో ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినందున.. ప్రధాన రాజకీయ పార్టీలన్ని ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం అవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఈ నెల 15న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశమవ్వనున్నారు. అనంతరం ఆ పార్టీ మేనిఫెస్టో ను విడుదల చేయనున్నారు. అదే రోజు బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వనున్నారు. నవంబర్ 9న కోనాయపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల అనంతరం.. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. అనంతరం కామారెడ్డిలోని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో బీఆర్ఎస్ వేగం పెంచింది. ఇప్పటికే ఓ వైపు కేటీఆర్, హరీష్ రావు.. మరోవైపు అభ్యర్థులు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా.. ఈనెల 15 నుంచి గులాబీ దళపతి రంగంలోకి దిగనున్నారు. ఈనెల 15న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులతో కేసీఆర్ సమావేశం కానున్నారు. అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడంతో పాటు.. పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తారు. నామినేషన్లు వేసే సమయంలో జాగ్రత్తలు.. ఎన్నికల నియామళి, ప్రచార వ్యూహాలను అభ్యర్థులకు కేసీఆర్ వివరించనున్నారు. అదే సమయంలో అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల మేనిఫెస్టోను కేసీఆర్ విడుదల చేయనున్నారు. ఆసరా ఫించన్లు, రైతుబంధు సాయం పెంపు వంటి రైతు, మహిళ, బీసీ, మైనారిటీలు, యువతను ఆకర్షించేలా పలు హామిలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో బీఆర్ఎస్ సభలను నిర్వహించనుంది. ఈ నెల 15 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన ప్రారంభం కానుంది.

## మూడు రాష్ట్రాల బరిలో దిగుతాం

### త్వరలోనే అభ్యర్థుల జాబితా: కేజ్రీవాల్



న్యూఢిల్లీ,అక్టోబర్9 : దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విందు కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించారు. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అయితే, స్వతంత్రంగా బరిలోకి దిగుతారా? లేదంటే 'ఇండియా' కూటమిలో భాగంగానా?అని విలేకరులు ప్రశ్నించగా.. ఏం జరిగినా వెంటనే మీకు తెలియజేస్తాం" అంటూ సామాధానమిచ్చారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. మరోవైపు ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా విపక్షాలు ఏర్పాటు చేసిన 'ఇండియా' కూటమిలో 'ఆప్' కూడా భాగమే. ఈ కూటమిలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాల్లో ఆప్ బరిలోకి దిగే అవకాశాలు చాలా తక్కువ. ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేయొచ్చని భావిస్తున్నారు. అయితే, ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో బలమైన కేడర్ ఉన్న కాంగ్రెస్.. ఆప్‌ను తమలో చేర్చుకుంటుందా? అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసిన సంగతి తెలిసిందే. నవంబరు 7 నుంచి రాష్ట్రాల వారీగా ఎన్నికలు నిర్వహించి, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడించనున్నారు.

## మోగిన ఎన్నికల నగారా

- ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు
- తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది ఓటర్లు
- తొలిసారిగా ఓటును వినియోగించుకోనున్న 60.2 లక్షల మంది ఓటర్లు
- నవంబర్ 30న పోలింగ్
- నవంబర్ 10వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ల ఉపసంహాకరణ 15
- డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు



న్యూఢిల్లీ,అక్టోబర్9 :

తెలంగాణలో పాటు నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నామ న్నారు. 40 రోజుల్లో ఐదు రాష్ట్రాల్లో పర్యటించాం. ఐదు రాష్ట్రాల అధికారులు, పార్టీల నేతలతో చర్చలు జరిపామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నాం అని తెలిపారు. తెలం గాణలో 119, ఛత్తీస్‌గఢ్‌లో 90, మిజోరాంలో 40, రాజస్థాన్‌లో 200, మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ పేర్కొన్నారు. మొత్తంలో ఐదు రాష్ట్రాల్లో 679 శాసనసభ స్థానాలున్నాయని తెలిపారు. మిజోరాం శాసనసభ పదవీకాలం డిసెంబర్ 17, ఛత్తీస్‌గఢ్ జనవరి 3, మధ్యప్రదేశ్ జనవరి 8, రాజస్థాన్ జనవరి 14, తెలంగాణ శాసనసభ పదవీకాలం జనవరి 18 ముగియనున్నట్లు పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది పురుష ఓటర్లు, 7.8 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో 60.2 లక్షల మంది తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. నవంబర్ 10వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. 13న స్క్రూట్నీ నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నారు.

## బీబీనగర్ - గుంటూరు మధ్య డబ్లింగ్‌కు మోక్షం

వివరాలు 2లో..

## బీజేపీ జెండా ఎగరవేస్తాం..

- తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతోంది
- కుటుంబపాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు
- బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## ఎన్నికల ప్రకటనతో కాంగ్రెస్‌లో జోష్

- తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల్లో ఆలోచన
- ఫలితాలు అనుకూలంగా ఉంటాయన్న సర్వేలు

వివరాలు 2లో..

## ప్రజానాడి



## సంప్రదాయ రీతిలో బొడ్డెమ్మ వేడుక

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) : గోదావరి తీరస్థ ధర్మపురి క్షేత్రంలో సోమవారం బొడ్డెమ్మ నిమజ్జన వేడుక వైభవంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈక్షేత్రంలో విప్రులు, గంగపుత్రులకు మాత్రమే పరిమితమైన ఈసనాతన పండగను వేరువేరుగా జరుపుకోవడం అనవాయితీగా వస్తున్నది. ప్రధానంగా గంగపుత్ర వాడలలో తొమ్మిది రోజులు బొడ్డెమ్మ వేడుకలను జరుపుకుని, భాద్ర పద పౌర్ణమి అనంతరం సామూహికంగా నిర్ణయించిన రోజున ముగించబడే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక స్థలంలో తొమ్మిది రోజులపాటు అన్ని రకాల పూలతో పూజించి, ఆటలాడి, ప్రదక్షిణ లాచరించి, నివేదనలు ఉంచడం అనాదిగా ఆచరిస్తున్న సత్సాంప్రదాయాచారం. బొడ్డెమ్మను సాగనంపనిదే... బతుకమ్మ పండుగ చేయని ఆచార క్రమంలో సోమవారం నిమజ్జన వేడుకలను జరుప నిశ్చయించుకుని, సామూహికంగా వివిధ పుష్పాలతో శోభాయమానంగా గౌరీదేవికి ప్రతీకయైన బొడ్డెమ్మను తీర్చిదిద్ది, సాయం సమయాన పిల్లాపాపలను సర్వాంగ సుందరంగా సింగారించి, నూతన ప్రస్తాలంకృతులైన మహిళలు, బొడ్డెమ్మను చేత బూని పిల్లా పాపలతో నడవగా, గోదావరి నది వరకు మేళతాళాలతో పాటలతో ఊరేగింపులో పాల్గొన్నారు. నదీ తీరాన తిరిగి ఆటపాటలతో గడిపి, రాత్రి సమయమైనాక నది నీటిలో బొడ్డెమ్మలను నిమజ్జనం చేసి వెను తిరిగారు. సాయంత్రంతో ప్రారంభమై, రాత్రి వరకూ జానపద బాణీలలో బృందం గానం చేసిన సాంప్రదాయ గీతాలు, ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కొప్పుల ఈశ్వర్ తనయ నందిని, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, జెడ్పీటీసీ అరుణ,కౌన్సిలర్లు పాల్గొన్నారు. గంగపుత్ర సంఘ, యూత్ బాధ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ధర్మపురి మున్సిపాలిటీ పక్షాన విద్యుత్ దీపాలు తదితర ఏర్పాట్లు చేశారు. పోలీసు బందోబస్తు చర్యలు గైకొన్నారు.ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా చేపట్టాలి

## లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలి

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ డిమాండ్



ధర్మపురి అక్టోబర్ 09 (ప్రజా మంటలు) : ప్రభుత్వ సంక్షేమ పథకాలైన దళిత బంధు, బిసి బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మిలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని, రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరిపి, బ్యాంకు రుణాలు సక్రమంగా మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ధర్మపురి మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వో గారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సం దర్భంగా లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ...దళిత బంధు పథకాల లబ్ధిదారుల ఎంపిక జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేస్తారని అనుకున్నామని, కానీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులను ఎంపిక చేయడం జరిగిందని మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అర్హులైన పేద లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, అనర్హులైన వారి పేర్లను వెంటనే దళిత బంధు జాబితా నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతపత్రం కూడా ఇస్తామని, ఇదే అంశంపై మంగళవారం రోజున గొల్లపెల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కుంట సుధాకర్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి,

# రాజస్థాన్‌లో బీజేపీ తొలి జాబితా విడుదల

మండవా,అక్టోబర్9 : ఐదు రాష్ట్రాలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాల్లోని పార్టీలు ఇప్పటికే జోరుగా ప్రచారం ప్రారంభిస్తున్నాయి. తమ అభ్యర్థుల జాబితాలను పార్టీలు సిద్ధం చేసుకుంటున్నాయి. తాజాగా రాజస్థాన్‌లో 41 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఆ జాబితాలో ఏడుగురు ఎంపీల పేర్లు ఉండడం గమనార్హం. ఏడుగురు ఎంపీలు ఉన్న జాబితాలో 41 మంది అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. అయితే, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే విధేయులకు ఈ జాబితాలో చోటు దక్కలేదు. ఎమ్మెల్యే నర్పత్ సింగ్ రాజ్‌వీ, రాజ్‌పాల్ సింగ్ షెకావత్ మాజీ ముఖ్యమంత్రికి విధేయులుగా ఉన్న కొందరు జాబితా నుంచి తొలగించబడ్డారు.ఝోత్వారా నుంచి రాజ్యవర్ధన్ రాథోడ్, విద్యాధర్ నగర్ నుంచి దియా కుమార్, తిజారా నుంచి బాబా బాలక్‌నాథ్, మండవా నుంచి నరేంద్ర కుమార్, కిషన్‌గఢ్ నుంచి భగీరథ్ చౌదరి, సవాయ్ మాధోపూర్ నుంచి కిరోడి లాల్ మీనా, సంచోర్ నుంచి దేవ్‌జీ పటేల్‌లకు టికెట్ ఇచ్చిన ఏడుగురు ఎంపీలలో ఉన్నారు.

# ముగిసిన కవిత లండన్ పర్యటన

## హైదరాబాద్ కు తిరుగు పయనం

హైదరాబాద్,అక్టోబర్9 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన మూడు రోజుల లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్ కు పయనమయ్యారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఆహ్వానం మేరకు లండన్ వెళ్లిన కవిత పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్లు - ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల పాత్ర అనే అంశంపై ఆ సంస్థ నిర్వహించిన సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. లండన్ లోని అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించి ఆయనకు నివాళులర్పించారు. అదే విధంగా నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమిని-యుకే ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం, రాజకీయాల్లో మహిళల పాత్ర, తెలంగాణ అభివృద్ధి, తన రాజకీయ ప్రయాణం వంటి వాటిపై ఆమె తన అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తన లండన్ పర్యటనను ముగించుకొని సోమవారం నాడు హైదరాబాద్ కి తిరుగు ప్రయాణమయ్యారు. లండన్ విమానాశ్రయంలో బీఆర్ఎస్, భారత్ జాగృతి కార్యకర్తలు మరియు ప్రవాస భారతీయులు ఆమెకు వీడ్కోలు తెలిపారు.

# నవంబర్ 9న కెసిఆర్ నామినేషన్లు

## గజ్వేల్,కామారెడ్డిల్లో నామినేషన్‌కు ఏర్పాట్లు



హైదరాబాద్,అక్టోబర్9 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్.. నవంబర్ 9వ తేదీన నామినేషన్లు దాఖలు చేయనున్నారు. గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుంచి కేసీఆర్ నామినేషన్లు సమర్పించనున్నారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో భాగంగా 9వ తేదీ ఉదయం సిద్దిపేట నియోజకవర్గంలోని కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు సీఎం కేసీఆర్. అనంతరం గజ్వేల్‌లో కేసీఆర్ మొదటి నామినేషన్ వేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డిలో రెండవ నామినేషన్ దాఖలు చేశారు. అనం తరం మధ్యాహ్నం 3 గంటలకు కామారెడ్డి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు.

# బాబుకు మద్దతుగా లక్షకార్డుల ఉద్యమం

న్యూఢిల్లీ,అక్టోబర్9 : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ సీనియర్ నేత కలిశెట్టి అప్పలనాయుడు 'లక్ష పోస్ట్ కార్డుల' ఉద్యమం చేపట్టారు. వివిధ వర్గాల నుంచి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సంతకం చేసి, రాసిన పోస్ట్ కార్డులను టీడీపీ నేత కలిశెట్టి అప్పలనాయుడు ఢిల్లీకు తీసుకొచ్చారు. ఈ లేఖలో సేవ్ ఆంధ్రప్రదేశ్ , సేవ్ డెమోక్రసీ, చంద్రబాబును అక్రమ అరెస్టు గురించి పోస్టుకార్డులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు 'లక్ష పోస్ట్ కార్డుల'ను ఏపీ ప్రజలు రాశారు. రాష్ట్రపతి కార్యాలయంలో లక్ష పోస్ట్ కార్డులను టీడీపీ నేత అప్పలనాయుడు అందజేయనున్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం కేసీఆర్ గుడ్‌న్యూస్

## ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు

హైదరాబాద్,అక్టోబర్9 : దసరాకు ముందే ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం కేసీఆర్ తీపికబురు అందించారు. నగదు రహిత, మరింత మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆరోగ్య పథకం అమలు చేయాలని మొదటి పీఆర్సీ కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పథకం అమలుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి కొంత మొత్తాన్ని, అంతే మొత్తంలో ప్రతి నెలా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ గా జమ చేయాలని పేర్కొంది. ఈ మేరకు తమ మూల వేతనంలో ఒక శాతం కాంట్రిబ్యుషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి గతంలో తెలిపారు. దీంతో మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో పలు మార్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వారి ప్రతిపాదనలను పరిశీలిం చారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దీని ప్రకారం.. ఈహెచ్ఎస్ అమలు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తుంది. ఈహెచ్‌సీటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. ప్రభుత్వం తరపున.. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, సాధారణ పరిపాలన శాఖల కార్యదర్శులు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ , ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈవో సభ్యులుగా ఉంటారు. ఈహెచ్ఎస్ సీఈవో సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల తరపున ఆరుగురిని, పెన్షనర్ల తరపున ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఉద్యోగులు, పెన్షనర్లు తమ కాంట్రూబ్యుషన్ గా ట్రస్టుకు ప్రతి నెల నిర్దేశిత మొత్తాన్ని జమ చేస్తారు. ఈ మొత్తం ప్రతినెల వారి వేతనం నుంచి ఆటోమెటిక్‌గా ట్రస్ట్‌కు బదిలీ అవుతుంది. ప్రభుత్వం అంతే మొత్తం మ్యాచింగ్ గ్రాంట్ గా ప్రతి నెల జమ చేస్తుంది. ఈహెచ్ఎస్ నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్య శ్రీ ట్రస్ట్ కు 15 పోస్టులను మంజూరు చేసింది. పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను ప్రత్యేకంగా విడుదల చేస్తారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నూతన ఎప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడంపై ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్ రావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయన్నారు.

# విద్యార్థుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్,అక్టోబర్9 : కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్డీ అక్రమాలపై నిరసన దీక్ష చేపట్టిన విద్యార్థులతో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన వర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, తదితరులతో చర్చించారు.. అనంతరం విద్యార్థుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిమ్మరసం తాగించి నిరసన దీక్ష విరమింపజేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కేయూ పీహెచ్డీ సమస్యను కొన్ని పార్టీలు రాజకీయం చేయాలని చూశాయన్నారు. విద్యార్థుల సమస్యను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లానని, మంత్రి కూడా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సానుకూలంగా స్పందించారన్నారు దాస్యం వినయ్ భాస్కర్. అంతేకాకుండా.. విద్యార్థులు కోరిన విధంగా లింబాద్రి, వాకాటి కరుణతో మాట్లాడుతామని, విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అయితే.. న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని కేయూ స్టూడెంట్ జేఏసీ, పీహెచ్డీ అభ్యర్థి, కేయూ స్టూడెంట్ జేఏసీ నేత రాంబాబు అన్నారు. పీహెచ్డీ సమస్యను విన్న మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పి.. వారం రోజుల టైమ్ అడిగారని, మేం ప్రభుత్వానికి 10 రోజుల టైమ్ ఇస్తున్నామన్నారు. మంత్రి కేటీఆర్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్ హామీ మేరకు నిరసన దీక్షకు 10 రోజులు విరామ ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. 10 రోజుల తర్వాత కూడా సమస్య పరిష్కరించకుంటే ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, అర్హులైన వాళ్లందరికీ న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

# బీబీనగర్ -గుంటూరు మధ్య డబ్లింగ్‌కు మోక్షం



హైదరాబాద్,అక్టోబర్9 : తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య కీలకమైన సికింద్రాబాద్- నడికుడి రైల్వే మార్గానికి డబ్లింగ్ కు మోక్షం లభించింది. ఈ మార్గాన్ని డబ్లింగ్ చేయాలంటూ ఎన్నో ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎట్టకేలకు ఈ మార్గంలో బీబీనగర్ - గుంటూరు మధ్య 239 కి.మీ. రెండో లైను నిర్మాణ పనులకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు రైల్వే శాఖ డబ్లింగ్ పనుల ప్రాజెక్టును మంజూరు చేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత కీలకమైన సికింద్రాబాద్- నడికుడి- గుంటూరు రైలు మార్గంలో బీబీనగర్, గుంటూరు మధ్య 239 కి.మీ. డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. రూ.2,853.23 కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రాజెక్టును మంజూరు చేస్తూ రైల్వేబోర్డు దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది. డబ్లింగ్ నిర్మాణ పనులకు త్వరలో రైల్వే శాఖ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయనుంది. బీబీనగర్- నడికుడి- గుంటూరు రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేస్తే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, చెన్నైలకు దూరభారం తగ్గనుంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, నెల్లూరు, చెన్నైలకు వయా విజయవాడతో పోలిస్తే.. నడికుడి, గుంటూరు మార్గంలో దాదాపు 46 కి.మీ. దూరం తక్కువ ఉంది. ముఖ్యంగా సికింద్రాబాద్ - విజయవాడ మధ్య ప్రస్తుతం రెండు రైల్వే రూట్లు ఉన్నాయి. ఇందులో కాజీపేట %--% ఖమ్మం మార్గంలో ప్రయాణిస్తే సికింద్రాబాద్ - విజయవాడ మధ్య 350 కి.మీ దూరం ఉంది. మరో మార్గమైన బీబీనగర్- నడికుడి- గుంటూరు మార్గంలో విజయవాడకు దూరం 336 కి.మీ మాత్రమే ఉంది. దీంతో బీబీనగర్ నడికుడి రైల్వే మార్గం అత్యంత రద్దీ మార్గంగా మారింది. దక్షిణ మధ్య రైల్వేలోఈ ట్రాక్ సామర్థ్య వినియోగం ఏకంగా 148.25 శాతం ఉంది. సింగిల్ ట్రాక్ కావడంతో.. ఒక రైలు ప్రయాణిస్తుంటే ఎదురుగా వచ్చే రైలును ముందు స్టేషన్‌లో నిలపాల్సి వస్తోంది. దీంతో రైళ్లు.. రైల్వే స్టేషన్ లలో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఈ మార్గంలో ఉన్న సింగిల్ ట్రాక్ లైన్ గరిష్ఠ వేగ సామర్థ్యం 130 కి.మీ. మాత్రమే ఉంది.ఇప్పటికే ఈ మార్గంలో 160 కిలోమీటర్ల వేగ సామర్థ్యం కలిగిన వందే భారత్ రైళ్లు వేగ సామర్థ్యాన్ని తగ్గించుకునినడుస్తున్నాయి. ఈ మార్గాన్ని డబ్లింగ్ చేస్తే రైళ్ల వేగం పెరగడం తోపాటు అదనపు రైళ్లు నడపడానికి అవకాశం ఉంటుంది. బీబీనగర్-గుంటూరు రైలు మార్గంలో డబ్లింగ్ చేసే 239 కిలోమీటర్లలో 139 కి.మీ. రైల్వే ట్రాక్ తెలంగాణ పరిధిలో, వంద కి.మీ. రైల్వే ట్రాక్ ఏపీ పరిధిలోకి వస్తుంది.సికింద్రాబాద్ నుంచి తిరుపతి, చెన్నైలకు తగ్గనున్న దూరాభారం బీబీనగర్- నడికుడి- గుంటూరు రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేస్తే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, చెన్నైలకు దూరభారం తగ్గనుంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, నెల్లూరు, చెన్నైలకు వయా విజయవాడతో పోలిస్తే.. నడికుడి, గుంటూరు మార్గంలో దాదాపు 46 కి.మీ. దూరం తక్కువ ఉంది. ముఖ్యంగా సికింద్రాబాద్ - విజయవాడ మధ్య ప్రస్తుతం రెండు రైల్వే రూట్లు ఉన్నాయి. ఇందులో కాజీపేట %- ఖమ్మం మార్గంలో ప్రయాణిస్తే సికింద్రాబాద్ - విజయవాడ మధ్య 350 కి.మీ దూరం ఉంది. మరో మార్గమైన బీబీనగర్- నడికుడి- గుంటూరు మార్గంలో విజయవాడకు దూరం 336 కి.మీ మాత్రమే ఉంది. దీంతో బీబీనగర్ నడికుడి రైల్వే మార్గం అత్యంత రద్దీ మార్గంగా మారింది. దక్షిణ మధ్య రైల్వేలోఈ ట్రాక్ సామర్థ్య వినియోగం ఏకంగా 148.25 శాతం ఉంది. సింగిల్ ట్రాక్ కావడంతో.. ఒక రైలు ప్రయాణిస్తుంటే ఎదురుగా వచ్చే రైలును ముందు స్టేషన్‌లో నిలపాల్సి వస్తోంది. దీంతో రైళ్లు.. రైల్వే స్టేషన్ లలో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఈ మార్గంలో ఉన్న సింగిల్ ట్రాక్ లైన్ గరిష్ఠ వేగ సామర్థ్యం 130 కి.మీ. మాత్రమే ఉంది. ఇప్పటికే ఈ మార్గంలో 160 కిలోమీటర్ల వేగ సామర్థ్యం కలిగిన వందే భారత్ రైళ్లు వేగ సామర్థ్యాన్ని తగ్గించుకునినడుస్తున్నాయి. ఈ మార్గాన్ని డబ్లింగ్ చేస్తే రైళ్ల వేగం పెరగడం తోపాటు అదనపు రైళ్లు నడపడానికి అవకాశం ఉంటుంది. బీబీనగర్-గుంటూరు రైలు మార్గంలో డబ్లింగ్ చేసే 239 కిలోమీటర్లలో 139 కి.మీ. రైల్వే ట్రాక్ తెలంగాణ పరిధిలో, వంద కి.మీ. రైల్వే ట్రాక్ ఏపీ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఎగుమతి అయ్యే సిమెంటు, బొగ్గు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరంగా ఉంటుంది. ఈ మార్గంలోని నడికుడి, జగ్గయ్యపేట, విష్ణుపురం, మేళ్లచెరువు, జాన్ పహాడ్ ప్రాంతాల్లో సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు సిమెంట్ రవాణా జరుగుతోంది. ముఖ్యంగా తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు ఈ లైను ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చిట్యాల నార్కెట్ పల్లి ప్రాంతాల్లో ఐరన్ స్టీల్ పరిశ్రమలు ఉన్నాయి. వీటి ఉత్పత్తుల రవాణాకు డబ్లింగ్ లైన్ తో ప్రయోజనాలు కలిగి ఉన్నాయి.

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత మాది

## మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి,అక్టోబర్9 : గెలిపించే బాధ్యత ప్రజలది అయితే.. అభివృద్ధి బాధ్యత బీఆర్ఎస్ పార్టీది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ కులాలకు చెందిన దివ్యాంగులకు మంత్రి నిరంజన్ రెడ్డి బ్యాటరీ వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. మీరంతా ఏకపక్ష తీర్పును ఇస్తే తాను సిపాయిలా పనిచేస్తానని తేల్చిచెప్పారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గడపకు సంక్షేమం, ప్రతి గల్లీలో అభివృద్ధి కనబడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలవుతున్నాయి. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అమల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని తెలి పారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాత, కొత్త నాయకులు సమిష్టిగా పని చేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇక సోమవారం ఉదయం మద్రికుంటలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన 100 మంది నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బాబురావులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి మంత్రి నిరంజన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు బండారు నగర్‌లో రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనం ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, గోపాల్ పేట, రేవల్లి మండలాల జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

# ఎన్నికల ప్రకటనతో కాంగ్రెస్‌లో జోష్

## తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల్లో ఆలోచన

## ఫలితాలు అనుకూలంగా ఉంటాయన్న సర్వేలు




హైదరాబాద్,అక్టోబర్9 : ఎన్నికలు ప్రకటించగానే కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. గాంధీభవన్ సందడిగా మారింది. దీనికితోడు తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఇప్పటి వరకూ ఫలితాల్ని పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒపీనియన్ పోల్స్ లో మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్ కన్నా ముందు ఉందని చెబుతున్నాయి. పూర్తిస్థాయి మెజార్టీ సాధించకపోయినా కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం ఉందని ముందస్తు సర్వేలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కనీసం ఐదు సీట్ల గ్యాప్ ఉంటుందని ఒపీనియన్ పోల్ చెబుతోంది. అయితే ఓట్లు పోలరైజ్ అయితే.. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ గ్యాప్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ ఇంత దూకుడుగా ఉన్నా వెనుకబడిందన్న విశ్లేషణలు వస్తున్నాయి. తెలంగాణ ఏర్పాటు నుంచి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నారు. పదేళ్లుగా ఉన్న పాలన వల్ల ప్రజల్లో అధికార వ్యతిరేకత అనేది సహజంగానే పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ అధికార వ్యతిరేకత తగ్గించడానికి బీఆర్ఎస్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోంది. దళిత బంధు, బీసీ బంధు సహా అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. త్వరలో మైండ్ బ్లాంక్ అయ్యే పథకాలతో మేనిఫెస్టో ప్రకటిస్తామని చెబుతున్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ.. ఇలాంటి పథకాలు ప్రకటిస్తే... ఇప్పటి వరకూ ఎందుకు అమలు చేయలేదన్న ప్రశ్న వస్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి ఇ?బబందికరంగా మారింది. యాంటీ ఇన్‌కంబెన్సీని అధిగమించడం కత్తి మీద సవాల్ గా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్క చాన్స్ అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత కాలంగా చేస్తున్నారు. అదే సమయంలో ఆరు గ్యారంటీ హామీల్ని ప్రకటించి జోరు మీద ఉన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటి నుండి .. ఆ పార్టీ పూర్తి స్థాయిలో జోష్ చూపిస్తోంది. రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు వెళ్తున్నారు. సీనియర్లు తమ మార్క్ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని చూపించడం మానేశారు. గెలుస్తుందన్న నమ్మకం ఏర్పడటంతో గెలిచిన తర్వాత పదవుల కోసం కొట్లాట పెట్టకోవచ్చన్న ఆలోచనలో ఎక్కువ మంది ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ అయింది. ఈ సారి గెలవకపోతే ఇంకెప్పుడూ గెలవలేమన్న అభిప్రాయంతో తాడేపేడో అన్నట్లుగాపోరాడుతున్నారు. గెలుపు గుర్రాలు అనుకున్న వారిని ఎవరినీ వదిలి పెట్టకుండా పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఆ పార్టీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. అయితే ఒపీనియన్ పోల్స్ లో కాంగ్రెస్ కాస్త ముందు ఉన్నందున.. బీఆర్ఎస్ ఒత్తిడిలో ఉందని అనుకోవడానికి లేదు. కేసీఆర్ ఎలాంటి రాజకీయ పరిస్థితులనైనా ఇట్టే మార్చగలరు. అందుకే వ్చేచ నెలన్నర రోజుల్లో బీఆర్ఎస్ కార్యాచరణ ఎలా ఉండబోతోందన్నది కీలకం. కేసీఆర్ జిల్లాలను ప్రచారంలో భాగంగా చుట్టేసి.. తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అనిపించగలిగితే.. సీన్ మారిపోతుంది. అందుకే ఒపీనియన్స్ పోల్స్ ను బట్టి.. రాజకీయ పార్టీలు ఎలాంటి సమర్థవంతమైన వ్యూహాలను అమలు చేస్తాయన్నదాన్ని బట్టే ఫలితాల ఉంటాయని అనుకోవచ్చు.

# కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ నుంచి ఆఫర్

## సీపీఐకి 2, సీపీఎంకు 2 సీట్లు ఇవ్వనున్నకాంగ్రెస్

## ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ఒక్కొక్క సీటు!




హైదరాబాద్,అక్టోబర్9 : తెలంగాణలో కీలక పార్టీల మధ్య పొత్తు పొడిచింది.. తెలంగాణ రాజకీయాల్లో ఇంతకాలం కమ్యూనిస్టులు సీపీఎం, సీపీఐ ఎవరితో జట్టుకడతారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. మొదట బీఆర్ఎస్‌తో అంటూ ప్రచారం జరగగా.. గులాబీ బాస్ కేసీఆర్ ఏకంగా అభ్యర్థులను ప్రకటించడంతో.. ఆపార్టీతో పొత్తు లేదంటూ కామ్రేడ్లు తేల్చిచెప్పారు. ముఖ్యంగా సీట్ల విషయంలో ఆయా పార్టీల మధ్య సయోధ్య జరగలేదంటూ ప్రచారం జరిగింది. ఇంతలోనే కమ్యూనిస్టు పార్టీలకు కాంగ్రెస్ నుంచి ఆఫర్ వచ్చింది. కాంగ్రెస్‌తో జట్టు కట్టేందుకు కామ్రేడ్లు సిద్ధమైనప్పటికీ.. సీట్ల సర్దుబాటు విషయంలో కొంచెం ఊగిసలాట నడిచింది. ఈ ఊగిసలాటకు సోమవారం బ్రేక్ పడింది. చివరకు కామ్రేడ్లు కాంగ్రెస్‌తోనే జట్టు కట్టేందుకు సిద్ధమయ్యారు. కమ్యూనిస్టులు కోరిన సీట్లకు కాంగ్రెస్ ఓకే చెప్పింది. పొత్తులో భాగంగా సీపీఐకి 2, సీపీఎంకు 2 సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ఒక్కొక్క సీటు చొప్పున ఉభయ కమ్యూనిస్టులకు మొత్తం నాలుగు సీట్లను కేటాయించింది. సీపీఐకి కొత్తగూడెం, మునుగోడు స్థానాలను, సీపీఎంకు భద్రచలం, మిర్యాలగూడెం స్థానాలను కేటాయించింది. భద్రాచలం కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పినపాక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయించేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో కమ్యూనిస్టులకు ఉన్న ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సీపీఎం, సీపీఐ పార్టీలకు చేరో రెండు స్థానాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరు జిల్లాల్లోని పార్టీ బలం, అదే విధంగా కమ్యూనిస్టు కేడర్ కలిసివస్తుందని హస్తం పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ.. మునుగోడు ఉపఎన్నికలో భాగంగా మొదట బీఆర్ఎస్ తో ప్రయాణాన్ని ప్రారంభించిన కమ్యూనిస్టులు చివరకు.. హస్తం పార్టీతో జతకట్టడం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# బీజేపీ జెండా ఎగరవేస్తాం..

## తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతోంది

## కుటుంబపాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

## బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్9 : ఎన్నికల షెడ్యూల్ విడుదల అనంతరం కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కుటుంబపాలన పోవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.. మోదీ నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు. రెండో స్థానం కోసమో, మూడో స్థానం కోసమో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడాలన్నారు. అమరవీరుల ఆకాంక్షలను బీఆర్ఎస్ గౌరవిం చలేదని.. ఉద్యమద్రోహులంతా ప్రగ తిభవన్‌లో చేరారంటూ వ్యాఖ్యానించారు. కాగా భారతీయ జనతా పార్టీ తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ కీలక వ్యూహాలతో ముందుకువెళ్తోంది. ఎన్నికల ముందు పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని మార్చిన బీజేపీ అధిష్ఠానం.. కాస్త ఆలస్యమైనా పక్కాగా ఎన్నికల వ్యూహాన్ని అమలు చేస్తోంది. నిజామాబాద్‌కి పసుపుబోర్డు, ములుగుకి ట్రైబల్ యూనివర్సిటీ మంజూరు చేసి తెలంగాణ ప్రజలను మెప్పించే ప్రయత్నంచేసింది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ రెండుజిల్లాల పర్యటనలకు వచ్చి ఈ ప్రకటనచేయడంతో రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాయి కమలం శ్రేణులు. తెలంగాణకు కేంద్రం అన్యాయంచేస్తోందన్న బీఆర్ఎస్ వాదనని తిప్పికొట్టేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది బీజేపీ. తొమ్మిదేళ్లలో పది లక్షలకోట్లు తెలంగాణకు ఇచ్చామన్న ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. కృష్ణాజలాల వాటాను తేల్చేందుకు ట్రిబ్యునల్ నియామక ప్రకటనతో మరో అడుగు ముందుకేసింది బీజేపీ. మధ్యలో తెలంగాణ బీజేపీలో కొంత గందరగోళం జరిగినా రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ స్థానంలో.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని తీసుకొచ్చి అన్నీ సెట్ చేసే ప్రయత్నాల్లో ఉంది కమలంపార్టీ. సీనియర్లతో పాటు పాతకొత్త నేతలందరినీ కలుపుకుని పోయే ప్రయత్నం మొదలైంది. ఎన్నికల కోసం పద్నాలుగు కమిటీలతో.. అసంతృప్త నేతలందరికీ పెద్దపీట వేసింది బీజేపీ అగ్రనాయకత్వం. అగ్రనేతల పర్యటనలతో దూకుడు పెంచబోతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శల డోసు పెరగబోతోంది. మోదీ మొన్నటి పర్యటనతోనే బీఆర్ఎస్‌పై ఆ పార్టీనుంచి గట్టి ఎదురుదాడి మొదలైనట్లయింది. ఐదురాష్ట్రాల ఎన్నికల్లో తెలంగాణకి ఆఖర్న ఎన్నికలు జరగబోతుండటంతో.. చివరి వారంలో సుడిగాలి పర్యటనలతో హోరెత్తించే వ్యూహంతో బీజేపీ ఉంది. అభ్యర్థు లకోసం గట్టి కసరత్తు చేస్తున్న బీజేపీ.. క్యాం డేట్లు లేరన్న లోటు రాకుండా సీనియర్ నేతలంతా ఎమ్మెల్యేలుగా పోటీచేయాల్సిందనే కండిషన్ పెట్టింది. దీంతో సీనియర్లంతా ఆయా నియోజక వర్గాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.



# ఛత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో : చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్

## నవంబర్ 7న తొలి విడత పోలింగ్

## నవంబర్ 17న రెండో విడత పోలింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్9 : ఛత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఆ రాష్ట్రంలో పలు సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నందున భద్రతా కారణాల రీత్య రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. నవంబర్ 7న తొలి విడత పోలింగ్, నవంబర్ 17న రెండో విడత పోలింగ్ జరుగుతుందని ప్రకటించారు. తొలి విడతలో పోలింగ్ జరిగే అసెంబ్లీ స్థానాలకు సంబంధించి అక్టోబర్ 13న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్‌ల ప్రక్రియ మొదలై అక్టోబర్ 20 వరకు కొన సాగనుంది. అక్టోబర్ 21న నామినేషన్‌ల స్క్రూటినీ జరుగుతుంది. అక్టోబర్ 23 ను నామినేషన్‌లను ఉపసంహరించు కునేం దుకు ఆఖరు తేదీగా నిర్ణయించారు. నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత పోలింగ్‌కు సంబంధించి అక్టోబర్ 21న గెజిట్ నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామి నేషన్‌లు మొదలుకానున్నాయి. అక్టోబర్ 30 వరకు నావి ఎనేషన్‌లను స్వీకరించనున్నారు. అక్టోబర్ 31న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. నామినేషన్‌ల ఉపసంహరణకు నవంబర్ 2 వరకు అవకాశం కల్పించారు. నవంబర్ 17న రెండో దశ పోలింగ్ జరుగుతుంది. రెండు విడతల్లో పోలైన ఓట్లను డిసెం బర్ 3న లెక్కించనున్నారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఆ రాష్ట్రంలో 2018కి ముందు దాదా పు 15 సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉంది. 2018 అసెం బ్లీ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 68 స్థానాలు, బీజేపీ 15 స్థానాలు, ఇతరులు మిగతా స్థానాల్లో విజయం సాధించారు. భూపేశ్ బఘేల్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ప్రధాన పోటీ ఉండనుంది.

# బాధితుల కోసం భరోసా, సఖీ కేంద్రాలు

సిద్దిపేట,అక్టోబర్9 : గృహ హింస బాధితుల కోసం భరోసా, సఖీ కేంద్రాలను సిద్ధిపేట జిల్లాలో అందుబాటులోకి తీసుకొ చ్చామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి మరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి- వెల్కుపల్లిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వృద్దాశ్రమం, మహిళా ప్రాంగణం, జిల్లా మహిళా సమాఖ్య భవనాలను మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లా మహిళా సమైక్య భవనాన్ని నిర్మించామని తెలిపారు. రూ. కోటితో మూడు ప్రాంగణాలనుకలిపి ప్రహరీ గోడ నిర్మించామని చెప్పారు. మరో రూ. కోటి పది లక్షల తో సీసీ కెమెరాలు, ఫర్నిచర్ అందుబాటులోకి తెస్తామన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో భరోసా, సఖి, ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్, బాల రక్ష భవన్ నిర్మించామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శిశు గృహను కూడా ఏర్పాటు చేశాం. ఇక్కడ వృద్ధాశ్రమం, మహిళా ప్రాంగణం, జిల్లా మహిళా సమాఖ్య భవనాలను ఏర్పాటు చేశాం. వృద్ధాశ్రమంలో తల్లిదండ్రులు పట్టించుకోని వయోవృద్ధులను తల్లిదండ్రులలాగ చూసుకుంటా మన్నారు. మహిళా ప్రాంగణంలో మహిళలకు వృత్తి శిక్షణ ఇస్తాం. గృహ హింస బాధితుల కోసం భరోసా, సఖీ కేంద్రాలు, అనాథ బాలల కోసం శిశు గృహ ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగాలు చేసే మహిళల కోసం ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్ అం దుబాటులోకి తెచ్చామన్నారు. అవసరమైన వారు ఉపయోగిం చుకునేలా అందరికీ వీటి గురించి తెలపాలని హరీశ్‌రావు సూచించారు. ఈఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, మహిళా సమాఖ్య సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా తాటికొండ రాజయ్య

జనగామ,అక్టోబర్9 : రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బాధ్యతలు స్వీకరించారు. రైతుబంధు సమితి అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజయ్య ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. రాజయ్యకు పలువురు రైతులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టికెట్‌ను ఈసారి శ్రీహరికి కేటాయించిన నేపథ్యంలో రాజ య్యకు కార్పొ రేషన్ పదవితో సముచిత ప్రాధాన్యం కల్పించారు. రాజయ్య రైతుబంధుసమితిఅధ్యక్షుడిగారెండేండ్ల పాటు కొనసాగనున్నారు.

# 25 సీట్లు వచ్చినా మా అధికారం

హైదరాబాద్,అక్టోబర్9 :తెలంగాణ ఎన్నికలు 2023లో ఎన్ని సీట్లు వచ్చినా బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నిజా మాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్య లు చేశారు. 25 సీట్లు వచ్చినా.. 60 సీట్లు వచ్చినా తెలం గాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని దీమా వ్యక్తం చేశారు. కామారెడ్డి సహా ఆర్మూర్, కోరుట్ల.. పార్టీ ఎక్కడ నుంచి పోటీ చేయమంటే అక్కడ నుంచి పోటీకి తాను సిద్ధమని అన్నారు. బీఆర్ఎస్‌తో కలసి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని అర్వింద్ అన్నారు. కేసీఆర్‌తో కలిసే ప్రసక్తే లేదని స్వయ ంగా ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో ఎన్ని కల ప్రచారానికి బీజేపీ అగ్రనేతలు రాబోతున్నారని అన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు

# మురళీ మోహన్ ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి,అక్టోబర్9 : తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు బాధాకరమన్న మాజీ ఎంపీ, సినీ నటుడు మురళీమోహన్.. ఆయన కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారని ధీమా వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసిన వ్యక్తిని సత్కరించాల్సింది పోయి జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. చంద్రబాబు అరెస్టు పట్ల దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడికి గ్రహణం పట్టిందని.. అయితే ఈ గ్రహణం ఎన్నో రోజులు ఉండదన్నారు. చంద్రబాబుకు సానుభూతి పెరుగుతోందన్న మురళీ మోహన్.. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. చంద్రబాబు మంచి నాయకుడని.. ఆయన అధికారంలోకి వచ్చి ఏపీని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం అవుతారని అన్నారు.

# నాలుగు రైలు సర్వీసుల పొడిగింపును ప్రారంభించిన కిషన్ రెడ్డి

## డా.వై.రాజ్ కుమార్ హర్షం



హైదరాబాద్-ప్రజామంటలు : భారత దేశంలో రైల్వే శాఖ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెల్లడానికి కారణం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అని జెడ్ ఆర్ యు సి సి మెంబర్ డా.వై.రాజ్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ లో ఒకే రోజు నాలుగు రైలు సర్వీసుల పొడిగింపును జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ రైలు సర్వీసులు తెలంగాణ ప్రజలకు అదనపు ప్రయాణ సౌకర్యాన్ని , సుదూర ప్రాంతాలకు నేరుగా వెళ్లే సౌక ర్యం కలుగుతుందన్నారు. కాజీపేట ప్రజలు పూణే వరకు ప్రయాణిం చడానికి సులభతరమైన రాత్రి ప్రయాణం సౌకర్యం కలుగుతుందన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్లో ఎక్స్టెన్షన్ ఆఫ్ ట్రైన్ నెంబర్.19713/19714 ఎక్స్ జైపూర్- కర్నూల్ సిటీ వరకు రైలును ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి, లోకేష్ వైష్ణోయి డిఆర్ఎమ్ జండా ఊపి ప్రారంభించారు.

# ఐఐటి కాన్పూర్‌లో విద్యార్థుల మధ్య ఘర్షణ

కాన్పూర్,అక్టోబర్9 : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) కాన్పూర్‌లో విద్యార్థులు చితకొట్టుకున్నారు. కళాశాలలో శనివారం జరిగిన వార్షిక క్రీడా కార్యక్రమంలో రెండు కబడ్డీ జట్ల మధ్య హింసాత్మక ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైఎంసీఏ-ఎన్ఎస్‌యూటీ జట్ల మధ్య ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు పడి మరీ తన్నుకున్నారు. కుర్చీలతో దారుణంగా కొట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# బిఆర్ఎస్‌ను గెలిపించే బాధ్యత ప్రజలది అయితే..

- అభివృద్ధి బాధ్యత బిఆర్ఎస్‌ది
- సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష : మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి,అక్టోబర్9 : గెలిపించే బాధ్యత ప్రజలది అయితే.. అభివృద్ధి బాధ్యత బీఆర్ఎస్ పార్టీది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ కులాలకు చెందిన దివ్యాంగులకు మంత్రి నిరంజన్ రెడ్డి బ్యాటరీ వాహ నాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. మీరంతా ఏకపక్ష తీర్పును ఇస్తే తాను సిపాయిలా పనిచేస్తానని తేల్చిచెప్పారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని మంత్రి పేర్కొ న్నారు. ప్రతి గడపకు సంక్షేమం, ప్రతి గల్లీలో అభివృద్ధి కనబడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలవుతున్నాయి. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అమల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాత, కొత్త నాయకులు సమిష్టిగా పని చేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇక సోమవారం ఉదయం మద్రికుంటలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంకు స్థాపన చేశారు. ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన 100 మంది నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బాబురావులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి మంత్రి నిరంజన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు బండారు నగర్‌లో రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనం ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, గోపాల్ పేట, రేవల్లి మండలాల జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

# ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ మోగిన నగారా!

- అసెంబ్లీ ఎన్నికలకు ముందేకూసిన ఎన్నికల "కోడ్"?
- డబ్బు సంచులు మోస్తున్న వాహనాల తనఖీల్లో పట్టుబడుతున్న స్థితి
- ఎన్నిలకలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లెన్ని?
- అధికారంలోకి రావాలంటే ఎన్ని సీట్లు కావాలి?



హైదరాబాద్-ప్రజామంటలు

ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది.ఏ క్షణంలో నైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని ముందే ప్రకటించినతెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ జరగనుండగా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ జరగనుండగా, రాజస్థాన్ లో నవంబర్ 23న, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాల్లో నవంబర్ 7న పోలింగ్ జరగనుంది. చత్తీస్ గఢ్ రాష్ట్రంలో మాత్రం రెండు విడతల్లో నవంబర్ 7, 17 తేదీల్లో పోలింగ్ జరగనుంది. అయితే, ఐదు రాష్ట్రాల్లో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఈ ఐదు రాష్ట్రాల్లో మొత్తం 679 నియోజక వర్గాలున్నాయి. వీటిల్లో 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే, రాష్ట్రాల వారిగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఎన్ని? ఎన్ని స్థానాల్లో గెలిస్తే అధికారంలోకి రావచ్చు అనే వివరాల్లోకెళ్లి పరిశీలించాల్సిన నేపథ్యం. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏ పార్టీ అయిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 60 స్థానాలు కావాలి. రాజస్థాన్ రాష్ట్రంలో పరిస్థితి రాజస్థాన్ రాష్ట్రంలో నవంబర్ 23న ఓటింగ్ జరగనుంది. ఈ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఇక్కడ మొత్తం 200 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏ పార్టీ అయిన అధికారంలోకి రావాలంటే 101 సీట్లు కావాల్సి ఉంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోపరిస్థితి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది. ఇక్కడ మొత్తం 230 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఏ పార్టీ అయిన అధికారంలోకి రావాలంటే మ్యాజిక్ ఫిగర్ 116 అసెంబ్లీ సీట్లలో విజయం సాధించాల్సి ఉంటుంది.ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో రెండు విడతల్లో అంటే నవంబర్ 7, నవంబర్ 17 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం భూపేష్ బఘేల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ ఏ పార్టీ అయిన అధికారంలోకి రావాలంటే 46 సీట్లు కావాలి.మిజోరాం రాష్ట్రంలో నవంబర్ 7న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం మిజో నేషనల్ ఫ్రంట్ ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ రాష్ట్రంలో మొత్తం40అసెంబ్లీనియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ ఏ పార్టీ అయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 21 సీట్లు కావాలి.

# బిజెపికి ఫేర్‌వేల్ : మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ,అక్టోబర్9 : ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రకటనతో దేశంలో రాజకీయ వేడి మొదలైంది. తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రకటనతోపాటు.. బీజేపీకి ఫేర్‌వెల్ ప్రకటిం చినట్లైం దని విమర్శించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రకటనతో.. బీజేపీ దాని మిత్ర పక్షాలకు ఫేర్‌వెల్ ప్రకటించినట్లే. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల్లో సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, ప్రగతిశీల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్తుంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# టిక్కెట్ల కేటాయింపు పై అలిగిన రేవంత్

## అధ్యక్షుడిపై అగ్రహంఅసహనానికి -గురై మధ్యలోలేచిపోయినరేవంత్



హైదరాబాద్-ప్రజామంటలు

తెలంగాణ అసెంబ్లీఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజే రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.వచ్చే ఎన్నికల్లో ఎలాగైనాహ్యాట్రిక్ కొట్టాలన్న లక్ష్యం తో బీఆర్ఎస్ ఇప్పటికే దూకుడు మీద ఉంది. ఇందులో భాగంగా కొన్ని మినహా దాదాపు సిట్టింగులకే సీట్లు కేటాయించారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచారంమొదలుపెట్టారు.బీఆర్ఎస్ కు గట్టి పోటీగా మారుతుందని అనుకుంటున్న కాంగ్రెస్ ఆరు సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో టికెట్ల విషయంలో పార్టీలో గందరగోళం నెలకొంది. సోమవారం జరిగిన టికెట్ ఎంపిక సమావేశంలో పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, స్క్రీనింగ్ కమిటీల మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో రేవంత్ రెడ్డి మధ్యలోనే అలిగిపోయారు.బీఆర్ఎస్ పార్టీ టికెట్ల కేటాయింపు చేసిన తరువాత కాంగ్రెస్ లో టికెట్లపై ఆశావహులు పెరిగారు. బీఆర్ఎస్ లో టికెట్ రాని వారు కొందరు కాంగ్రెస్ లో చేరారు. వీరితో పాటు ఎప్పటి నుంచోపార్టీ కోసంపనిచేస్తున్న టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న నేపథ్యం. ఈ తరుణంలో సోమవారం తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీని నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీలకు 34 సీట్లు కేటాయించకపోవడంపై స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఆందోళనకు దిగారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటి వరకు 74 మంది అభ్యర్థుల లిస్టుకు హైకమాండ్ ఓకే చెప్పింది. మిగిలిన 19 స్థానాలను పెం డింగులో ఉంచింది. ఈ తరుణంలో నిర్వహించిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం రసాభాసగా సాగింది. కొంతసేపు రేవంత్ రెడ్డి, స్క్రీనింగ్ కమిటీ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కొందరు సీనియర్ నాయకులు పార్టీ అధ్యక్షుడిపై అగ్రహం వ్యక్తం చేస్తూ హై కమాండ్ వద్ద తేల్చుకుంటామని సవాల్ విసరడం విశేషం.రేవంత్ రెడ్డి వరంగల్ వెస్ట్ లో నరేందర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ లో అరికెల నర్సారెడ్డి, ఆర్మూరులో రాజారామ్ యాదవ్, ఎల్లారెడ్డిలో సుభాష్ రెడ్డి, దేవరకొండలో బిల్యానాయక్,ఇల్లందుకుహరిప్రియ, సూర్యాపేట పటేల్ రమేష్ రెడ్డి, చెన్నూరు బోడ జనార్దన్ కు ఇవ్వాలని కోరుతున్నారు. కానీ ఆయా నియోజకవర్గాల్లోని వారు వీరికి టికెట్ల కేటాయింపుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. అయితే స్క్రీనింగ్ కమిటీ సభ్యుల వాగ్వివాదంతో అసహనానికి గురైన రేవంత్ రెడ్డి పార్టీ సమావేశం మధ్యలోనే లేచిపోయాడు. దీంతో పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం..



## ఆశీర్వదించండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల అక్టోబం9 (ప్రజా మంటలు) : జగిత్యాల పట్టణంలోని 2వ వార్డు, లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని వెంట నడవగా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు సంబంధించిన కర పత్రాలు పంపిణీ చేస్తూ, ప్రచారం నిర్వహించారు.మహిళలకు ఆర్ టి సీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తాం..అంటూ పలు పథకాలను వివరిస్తూ...ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మహిళలను పలకరిస్తూ...ప్రచారం చేపట్టారు.ఇంకా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను అమలు చేస్తామంటూ..ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలని కోరుతున్నారు.

# నేతల తలరాతలు మార్చేది మహిళా ఓటే!



హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. వివిధ పార్టీలు ఇప్పటినుంచే వారిని ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. పరిశీలకుల అంచనా ప్రకారం ఓటు హక్కు వినియోగంలో పురుషుల కంటే నేడు మ హిళలే చైతన్యవంతంగా ఉన్నారు. అందుకే..మహిళల ఓట్లని కొల్లగొ ట్టేందుకు అన్ని రాజకీయ పక్షాలు తమ ప్రయత్నం ప్రారంభించాయి. ఇప్పటికే, రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం 3.17 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు - 1,58,71,493, మహిళలు 1,58, 43,339 మంది ఉన్నారు. నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మ హిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మొత్తం 119 నియోజకవర్గాల్లో సగానికి పైగా స్థానాల్లో మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉన్నారు. పోటీ చేయాలనుకుంటున్న వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ఓటర్ల జాబితా పట్టుకుని తిరుగుతున్నారు. ఎన్నికల ఫ లితాలను శాసించే శక్తి మహిళలకే ఉందని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించాయి. వారు ఎటువైపు మొగ్గు చూపితే అటే విజయం వరించే అవకాశం ఉంటుందని పార్టీలు బలంగా నమ్మతు న్నాయి. మహిళా ఓటర్లలో సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉటుందని, వారిని ఆకట్టుకునేలా పథకాలు ఉంటే నమ్మకంగా ఓట్లు వేస్తారని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఇక, ఎన్నికల పక్రియలో మహిళల ప్రాధాన్యం, పాత్ర క్రమంగా పెరుగుతోంది. చరిత్రలో తొలిసారి.. 2019 ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నాడు 67.2 శాతం మహిళలు ఓటు వేయగా, పురుషుల శాతం 67. ఇటీవల కర్ణాటకలో జరిగిన శాసనసభ ఎన్నికలు మహిళలు కేంద్రంగానే జరిగాయి. కర్ణాటకలో కాంగ్రెస్, బిహార్‌లో జెడియు, తమిళనాడు లో డిఎంకె, ఢిల్లీలో ఆప్ గెలుపు నకు మహిళా ఓట్ల అవసరాన్ని గుర్తించి పథకాలు ప్రకటించడాన్ని చూశాం. కర్ణాటకలో మహిళా పథకాలు విజయం అందించడంతో తెలంగాణలోనూ అవే తరహా పథకాలు తెస్తామంటూ కాంగ్రెస్ ఇటీవల హామీలు ఇచ్చింది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మహిళా ఓటర్ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి తమదైన శైలిలో ప్రయత్నిస్తున్నాయి. ఈ మేరకు మేనిఫెస్టోలు రూపొం దిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళల ఓట్లను దృష్టిలో పెట్టుకుని నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు డిపాజిట్.. వంట గ్యాస్ సిలిండర్‌పై రాయితీ.. బస్సుల్లో ఉచిత పయాణం..వంటి పథకాలను ప్రకటించనున్నట్లు సమాచారం.

# యుద్ధాలతో ప్రపంచదేశాలపై తీవ్ర ప్రభావం

ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికారణంగా ఉక్రెయిన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రపంచదేశాలు అనేకం అతలాకుతలం అయ్యాయి. ఈ నష్టం కోలుకోవడానికి మరి కొన్నేళ్లు పట్టనుంది. ఉక్రెయన్ ఇప్పట్లో కోలుకునేలా కనిపించడం లేదు. అమెరికా సైనిక సాయంతో కొంత నిలదొక్కుకున్నా..యుద్ధం తీవ్రత తగ్గింది. రష్యా కూడా నిరంతరంగా యుద్ధం చేయలేని స్థితికి వచ్చింది. ఈ క్రమంలో ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి మరో యుద్ధానికి తెరతీసింది. మెరుపుదాడి కారణంగా వందలాది మంది మృత్యువాత పడ్డారు. ఇప్పటి వరకు జరిగిన పోరులో ఇరువైపులా వెయ్యిమందికి పైగా మరణించగా.. వారిలో సాధారణ పౌరుల సంఖ్యనే అధికంగా ఉంది. హమాస్ దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యాహు అధ్యక్షతన ఆదివారం భద్రతామండలి భేటీ జరిగింది. ఈ భేటీలో.. హమాస్ చర్యను తీవ్రంగా ఖండించిన మంత్రులు, అధికారులు.. యుద్ధానికి ఆమోదం తెలిపారు. దాంతో.. ఇజ్రాయెల్ దూకుడుతో మరో యుద్ధానికి తెరలేచే ప్రమాదం లేకపోలేదు.

ప్రపంచంలో యుద్ధాల కారణంగా చిన్నదేశాతు తీవ్రంగా నష్టపోతున్నాయి. తైవాన్‌పై చైనా కాలు దువ్వుతోంది. భారత్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయ్‌లకు మద్దుతగా సైనిక సాయం ప్రకటించడంతో యుద్ధం తీవ్రస్థాయికి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్- పాలస్తీనాల యుద్ధం ఉధృతంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.ఈ క్రమంలో ఇజ్రాయెల్ ప్రతిదాడి తో గాజా గజగజలాడుతోంది. గైడెడ్ మిసైల్స్, రాకెట్ దాడులతో గాజాలోని భవంతులు పేకమేడల్లా కూలిపోతున్నాయి. శనివారం పాలస్తీనా టవర్ కుప్పకూలగా.. ఆదివారం మధ్యాహ్నం లక్ష్యాలపై దాడులు జరిపినట్లు ఐడీఎఫ్ తెలిపింది. 13 ఆకాశహార్మ్యాలు, 30 భారీ భవనాలు, ఇతర బిల్డింగ్‌లు నేలకూలాయి. వీటిల్లో వతన్‌టవర్, అల్-అక్లాక్ టవర్, మాతర్ సముదాయం ఉన్నాయి. ఇజ్రాయెల్ దాడులతో 400 మంది పౌరులు మరణించారని పాలస్తీనా ఆరోగ్య శాఖ పేర్కొంది. శనివారం హమాస్ సుమారు ఏడువేల రాకెట్లతో ముప్పేట దాడికి దిగగా.. ప్రతిదాడిని ప్రారంభించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సె ఆదివారం యుద్ధం తీవ్రతను పెంచింది. సరిహద్దుల్లో ఉన్న పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సరిహద్దు వెంబడి కీలక ప్రాంతాల్లో హమాస్‌లు, ఐడీఎఫ్ మధ్య పోరు కొనసాగుతోంది. ఇజ్రాయెల్ ప్రతిదాడులకు దిగనుండ దంతో గాజాపై భీకర దాడులు ఉంటాయని స్పష్టమవుతోంది. సరిహద్దుల్లోని పౌరులను తరలించడం కూడా యుద్ధ వ్యూహంలో భాగమేనని తెలుస్తోంది. సరిహద్దుల్లో భారీ సంఖ్యలో యుద్ధ ట్యాంకులను, ఫైటర్‌జెట్లను మోహరించడంతో.. ఏదైనా జరగొచ్చని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. 1973 తర్వాత ఇజ్రాయెల్ రెండోసారి 'యుద్ధ స్థితి'ని ప్రకటించడం గమనార్హం..! ఇజ్రాయెల్‌లో నక్కిన హమాస్ ఉగ్రవాదులను చాలా వరకు మట్టుబెట్టినట్లు అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ఉగ్రవాదులను సజీవంగా పట్టుకున్నామని పేర్కొన్నారు. సరిహద్దు గ్రామాలు, పట్టణాల్లో ఇంకా ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. ఈ క్రమంలో హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ వ్యాప్తంగా అన్ని నగరాల్లో ఐడీఎఫ్ మోహరించింది. హమాస్ దాడుల్లో తమ పౌరులు, అధికారులు 700 మంది వరకు మృతిచెందినట్లు, 2 వేల మందికి పైగా గాయడ్డట్లు ప్రభుత్వం ప్రకటించింది. మృతుల్లో 10మంది నేపాలీలు ఉన్నట్లు ఇజ్రాయెల్‌లోని నేపాల్ రాయబార కార్యాలయం ప్రకటించింది. ఈ రెండ్రోజుల్లో 2 వేల మందికి పైగా క్షతగాత్రులయ్యారని, వారిలో రెండొందల మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మరోవైపు హమాస్‌కు మద్దతుగా హిజ్బుల్లా ఉగ్రవాదులు లెబనాన్ భూభాగం నుంచి ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు చేశారు. తమ డిఫెన్స్ వ్యవస్థలు ఆ మిసైల్స్, రాకెట్స్‌ను సమర్థంగా ఎదుర్కోగలిగాయని ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ క్రమంలో అప్రమత్తం అయిన భారత్ పౌరులను జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇజ్రాయెల్‌కు వారంపాటు విమానాలను రద్దుచేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. హమాస్ దాడి ప్రారంభమవ్వగానే.. విమాన సేవలను నిలిపివేస్తున్నామని ప్రకటించిన ఎయిరిండియా.. అప్పటికే టెల్ అవివ్‌లో విధుల్లో ఉన్న 10 మంది సిబ్బందిని ఇథియోపియా విమానంలో వెనక్కి రప్పిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయిల్‌పై దాడి జరిపిన ఉగ్రవాద సంస్థ హమాస్‌కు పలు అరబ్ దేశాలు మద్దతు ప్రకటించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలి ఖొమెనీ సీనియర్ సలహాదారు హమస్ దాడిని గర్వకారణంగా అభివర్ణించారు. హమాస్ ఆపరేషన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ జనరల్ చెప్పారు. పాలస్తీనా, జెరూసలేం విముక్తి చెందేదాకా.. పాలస్తీనా మిలిటెంట్లకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సౌదీ అరేబియా విదేశాంగ శాఖ గాజాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు ప్రకటించింది. పాలస్తీనా గ్రూపులు... ఇజ్రాయిల్ ఆక్రమణదళాలకు మధ్య పోరాటం తక్షణం ఆగాలని కోరింది. తాజా పరిస్థితికి ఇజ్రాయిల్‌దే పూర్తి బాధ్యత అని ఖతార్ వ్యాఖ్యానించింది. ఒప్పందాలను గౌరవించేలా ఇజ్రాయిల్‌ను ఒప్పించాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. యూఏఈ కూడా ఈ ఘటనలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తక్షణం దాడులు ఆగాలని... పౌరుల ప్రాణాలు కాపాడాలని కోరింది. కువైట్ ఇజ్రాయిల్ దాడులను ఖండించింది. అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్ రెచ్చగొట్టే చర్యలను, సెటిల్మెంట్ల విస్తరణను ఆపాలని కోరింది. ఇజ్రాయిల్, పాలస్తీనా అత్యంత సంయమనం పాటించాలని ఒమన్ కోరింది. పాలస్తీనా ప్రజలు తమ హక్కులను పొందేందుకు దాడులొక్కటే మార్గంగా కనిపిస్తున్నాయని హమస్ ఆపరేషన్ గౌరవప్రదమైన విజయని సిరియా అభివర్ణించింది.

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

## మానసిక ఉద్రేకాల నిగ్రహం అవసరం

### అక్టోబర్ 10... 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం'



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ప్రతీ ఏడాది అక్టోబర్ 10న 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం' జరుపు కుంటున్నాం. నేటి ఔతాహిక యువ తరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సత మవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణం లోనే చూస్తున్న. ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలి పేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారి పోతుంటారు. నిజానికి మనలో 40 శాతం




పిచ్చి వాళ్ళేననేది నిపుణుల అంచనా అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్ గా వుండేవాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ?! ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి పేరుపిచ్చి, సినిమాల పిచ్చి.. గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతి వాగుడు, మితిమీరిన కోపం... వైద్య పరి భాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇన్సోమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించుకోలేకపోవడమే రుగ్మతను తెచ్చి పెడ్తుంది.

ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంత వరకు ఎవరూ మనని తప్పుపట్టారు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభ మవుతుంది. మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి.

1). సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం.... కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. 2).అమ్నోసియా... ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చి పోతుంటారు. 3).ఆస్పర్జెర్స్ సిండ్రోమ్.... వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. 4).మహా ఒత్తిడి... ఈ ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి.

ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోష కరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపు కునేందుకు ఆసక్తి చూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మ హత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. 5).ఓసీడీ... ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్... అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఉంటుంది.

వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. పండుటాకులకూ పసిబిడ్డలకూ పెద్దగా తేడా ఉండదు. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయుం పెరగడంతో వృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతోపాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యా పెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వంద మందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.

మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించ వచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. నాడీ సంబంధిత ప్రసరణ వ్యవస్థ (న్యూరో ట్రాన్స్ మిట్టర్స్)...మానసిక రుగ్మతలు మెదడులోని న్యూరో ట్రాన్స్ మిట్టర్స్ అని పిలువ బడే ప్రత్యేక రసాయనాలలో కలిగే అసాధారణమైన సమతుల్యానికి సంబంధం కలిగి ఉంటాయి. మెదడులో ఉండే నాడీ కణాలు ఒకదానితో మరొకటి సంబంధాన్ని నెరపుతూ ఉండడానికి సహకరించు కుంటాయి. ఒకవేళ ఈ రసాయనాలలో సమతౌల్యం లోపించినా లేక అవి సరిగా పనిచేస్తూ ఉండకపోయినా, మెదడులో సంకేతాలు ఒకచోట నుండి మరొకచోటకు సరిగా పంపబడుతూ ఉండవు, మానసిక అనారోగ్య లక్షణాలకు దారి తీస్తాయి.

జన్యు శాస్త్రం... కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల మరియు ఇతర అంశాల వల్ల %--% అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి.

అంటు రోగాలు...మెదడు దెబ్బ తినడానికి మరియు మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగి వుంటాయి.

ఉదాహరణకు పీడియాట్రిక్ ఆటో ఇమ్యూన్ న్యూరో సైకియాట్రిక్ డిజార్డర్ (పి.ఏ.ఎన్.డి.ఏ) గా పిలువబడే పరిస్థితి పిల్లలలో స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా అనేది అబ్సెస్సివ్-కంపల్సివ్ డిజార్డర్ (నిరంతరం ఒకే భావంతో ఉండే స్థితి-తప్పనిసరి, బలవంత మైన వైకల్యం) మరియు ఇతర మానసిక రుగ్మతలు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది.

మెదడులో లోపాలు లేక గాయం...మెదడులో లేక మెదడు లోని కొన్ని భాగాలలో లోపాలు కలుగడం లేక గాయాలు కలిగి వుండడం అన్నది కొన్ని మానసిక రుగ్మతలతో సంబంధం కలిగి ఉంటుంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# రాజ ధర్మం



వజ్రగిరి రాజ్యాన్ని వజ్రసేనుడు అనే రాజు పరిపాలించేవాడు.ప్రజలను తన కన్న బిడ్డల వలె చూసుకునేవారు.ఆ రాజుకు వేట అంటే మహా సరదా!.అడవికి వెళ్ళి జంతువులను వేటాడి ఆనందించే వాడు.ఒక రోజు జంతువులను వేటాడటం కోసం అడవికి వెళ్ళాడు.రాజు మృగాలను తరుముతూ చాలా దూరం వెళ్ళి,అడవిలో దారి తప్పాడు.ఇంతలో చీకటి పడింది.ఆ రోజు రాత్రి రాజు ఒక పెద్ద చెట్టు పైకి ఎక్కి నిద్ర పోవడానికి ఉపక్రమించారు.ఇంతలో చెట్టు కింద కొన్ని జంతువుల మాటలు వినిపించాయి.అవి మానవ భాషలో మాట్లాడటం మొదలు పెట్టాయి. రాజుకు వాటి మాటలు వినాలనే కుతూహలం కలిగింది.

అందులో ఒక మృగం మన రాజు ధర్మప్రభువు. తమ ప్రజలను కన్న బిడ్డల వలె చూసుకుంటున్నాడు, కానీ అతని వేట వల్ల మనం పడుతున్న ఇబ్బందులను ఆలోచించడం లేదు అన్నది. మరొక జంతువు వేట పేరుతో మనల్ని చిత్రహింసలకు గురిచేస్తున్నాడు, మనం కూడా ఈ రాజ్యం లోనే నివశిస్తున్నాము.మన ప్రాణాలను కాపాడటం రాజ ధర్మం కదా అని వాపోయింది.

ఈ మాటలు విన్న రాజు వజ్రసేనుడికి ఆ రాత్రి నిద్ర పట్టలేదు. తెల్లవారిన వెంటనే రాజు తన రాజ్యానికి తిరిగి వెళ్ళాడు.ఆ జంతువులు అన్న మాటలే అతని చెవుల్లో మారు మ్రోగుతున్నాయి.అడవిలోకి వెళ్ళి వచ్చిన రాజులో ఏదో మార్పును గ్రహించాడు, మంత్రి.ఒక రోజు మంత్రి అడవిలో ఏం జరిగిందో!చెప్పమని రాజును అడిగాడు.అక్కడ జరిగిన విషయమంతా పూసగుచ్చినట్లు మంత్రికి చెప్పారు రాజు.జంతువుల మాటల్లో ధర్మం ఉందని పలికాడు మంత్రి.

రాజు వెంటనే ప్రజలందరిని సమావేశపరిచి,ఈ దినము నుంచి నాతో పాటు ఎవరూ వన్యప్రాణులను చంపకూడదని రాజు, రాజ శాసనం చేశారు.అప్పటి నుండి ప్రజలు జంతువుల వేట మానుకున్నారు.తిరిగి మరలా ఒక రోజు రాజు అడవికి వెళ్ళి, జంతువులు ఏమనుకుంటున్నాయో తెలుసుకోవాలనుకున్నాడు.రాత్రికి చెట్టెక్కి కూర్చున్నాడు.జంతువులన్నీ రాజు చేసిన పనిని పొగుడుతూ అభినందనలు తెలిపాయి.రాజు వాటి మాటలు విని ఎంతో ఆనందపడ్డాడు.

**దాసరి చంద్రమోహన్,ఎన్ తిమ్మాపురం,**
**గుంతకల్లు మం అనంతరం జిల్లా.**
**సెల్ నెంబర్ 9177948813**

# కేసీఆర్ మరోసారి సీఎం అవటం ఖాయం

## అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్-ప్రజామంటలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. నవంబర్ 30న పోలింగ్ జరగనుండగా, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువడనున్న విశయం తెలిసిందే!ఈ క్రమంలోనే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ మరోసారి కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. మరో పర్యాయం సీఎంగా కొనసాగుతారని తెలిపారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ కేసీఆర్ మరోసారి విజయం సాధించి మరో దఫా ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ధీమా వ్యక్తం చేశారు. దారుస్సలాంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అసదుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉన్న తమ పార్టీ తెలంగాణలోనే కాకుండా రాజస్థాన్ లోనూ దృష్టి సారించిందని వివరించారు. రెండు రాష్ట్రాలకు వేర్వేరు సమస్యలు ఉన్నాయనీ, ఐతే మైనారిటీలకు సంబంధించిన సమస్యలు ముఖ్యమైనవని, సామాజిక సాధికారత విషయంలో అవి ఇంకా వెనుకబడి ఉన్నాయని ఆయన అన్నారు.ఎంఐఎంను బీజేపీ బీ-టీమ్గా అభివర్ణిస్తూ కాంగ్రెస్ ఎలా టార్గెట్ చేస్తోందన్న ప్రశ్నకు అసదుద్దీన్ సమాధానమిస్తూ, 2004లో, ఆ తర్వాత 2008లో వామపక్షాలు తమ మద్దతును నిలిపివేసినప్పటికీ తమ పార్టీ కాంగ్రెస్ కు ఎలా మద్దతిచ్చిందో గుర్తు చేశారు.ఇది వారి కపటత్వానికి, రాజకీయ అహంకారానికి, మేధో నిజాయితీకి పరాకాష్టఅని ఆయ న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం గురించి కూడా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. పాలస్తీనా గురించి దివంగత బీజేపీ నేత ఒకరు అరబ్ కమ్యూనిటీకి చెందిన భూములను ఆక్రమించారని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ సైన్యానికి, హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే!పాలస్తీనాకు సంఘీభావంగా భారత్ పోస్టల్ స్టాంప్ ను కూడా విడుదల చేసిందని ఆయన తెలిపారు. భారతదేశం ఎల్లప్పుడూ పాలస్తీనాకు మద్దతు ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇందులో మార్పు వచ్చిందని తెలిపారు.

# శవాల దిబ్బగా అఫ్గాన్ ప్రావిన్స్

## భూకంపం ధాటితో కుప్పకూలిన ఇళ్లు

## చురుకుగా సహాయక చర్యలు

కాబూల్,అక్టోబర్9 : అఫ్ఘాన్ భూకంపం ధాటికి అతలాకుతలం అయ్యింది. ఎటు చూసినా కూలిపోయి మట్టిదిబ్బలుగా మారిన ఇళ్లు.. ఆనవాళ్లు లేకుండాపోయిన గ్రామాలు.. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ బయటపడుతున్న శవాలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. విగతజీవులైన ఆత్మీయులను చూసి మిన్నంటుతున్న రోదనలు.. రాత్రంతా వారి మృతదేహాల వద్దే జాగారం.. కట్టుబట్టలు తప్ప ఏం మిగలని దైన్యం.. ఇంకా జాడ తెలియని ఎన్నో కుటుంబాలు.. ఇవీ వరుస భారీ భూకంపాలతో కకావికలమైన అఫ్ఘానిస్థాన్‌లో కనిపిస్తున్న హృదయవిదారక దృశ్యాలు. మిలిటరీతోపాటు స్వచ్ఛంద సంస్థలకు చెందిన బృందాలు సహాయ కార్యక్రమాలు చేపడుతున్నాయి. 7బృందాలను పంపామని, ఇతర ప్రావిన్సుల నుంచి కూడా మరికొన్ని బృందాలు వస్తున్నాయని అఫ్ఘాన్ రెడ్ క్రీసెంట్ సొసైటీ ప్రతినిధి తెలిపారు. వైద్యులు హెరాత్ ప్రాంతీయ అస్పత్రి వద్ద 5 శిబిరాలు ఏర్పాటు చేసి గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి వలస విభాగం వైద్యులు, అంబులెన్సులను పంపింది. భూకంపం ప్రభావిత ప్రాంతాలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని పాకిస్థాన్ తెలిపింది. క్రికెట్ ప్రపంచ కప్‌లో తనకు వచ్చే ఫీజు మొత్తం భూకంప బాధితులకు విరాళంగా ఇస్తానని అఫ్ఘాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ ప్రకటించారు.పశ్చిమ అఫ్ఘాన్‌లోని హెరాత్ ప్రావిన్సులో శనివారం మధ్యాహ్నం సంభవించిన వరుస భూప్రకంపనల్లో మరణించిన వారి సంఖ్య 2 వేలు దాటింది. 2,060 మంది మరణించారని, 9,240 మంది గాయపడ్డారని, పలు గ్రామాలు, వందలాది ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. మొదట 6.3 తీవ్రతతో భారీ భూకంపం సంభవించగా తర్వాత మరో 8 శక్తిమంతమైన ప్రకంపనలు కుదిపేశాయి. శనివారం రాత్రి వరకు 300 మందికి పైగా మరణించినట్టు గుర్తించారు. కొందరు రాత్రంతా అయినవాళ్ల మృతదేహాల వద్ద రోదిస్తూ ఉండిపోగా.. మరికొందరు కుటుంబ సభ్యుల జాడ తెలియక చీకట్లో శిథిలాల మధ్య గడిపారు.

prajamantalau daily pages (10-10)_times of varha main (13-2).qxd 10/10/2023 5:08 AM Page 4



## మధ్యలోనే ఆగిపోయిన మున్సిపల్ సమావేశం

### కరెంటు మీటరు రావాలంటే 3 మాసాలు పడుతుంది



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** మున్సిపాలిటీ వారు ఆదరా బాదరగా ఎలక్షన్ కోడ్ వస్తే సమావేశం ఏర్పాటు చేసుకోలేము అని ఈ నెల న ఎజెండా ఇచ్చి ఈ రోజు సాధారణ సమావేశం ఏర్పాటు చేసారు. ఎజెండాలో ప్రజల మౌలిక వసతులపై ఒక్క అంశం కూడ చేర్చకుండా కేవలం దశాబ్ది ఉత్సవాల బిల్లులు మరియు మొన్నా కేటిఆర్ వచ్చినప్పుడు చేసిన ఏర్పాట్లకు బిల్లుల చెల్లింపుల అంశాలను చేర్చి మొత్తం 17 అంశాలు, టేబుల్ ఎజెండా క్రింద 3 అంశాలను చేర్చి వాళ్ళ బిల్లులు పాస్ చేసుకొని సమావేశం మధ్యలోనే ఎలక్షన్ కు సంబంధించిన విషయం వెలువడటంతో అర్ధాంతరంగా కమీషనర్, కలెక్టర్ పిలుస్తున్నారు అని వెళ్ళిపోవడంతో మధ్యలోనే ఆగిపోయిన సమావేశం. డబల్ బెడ్రూంలకు సంబంధించి ఎంఎల్ఏ 520 డబల్ బెడ్ రూమ్ వాళ్ళు వెళ్ళి తాళాలు తీసి వేసి మీతాళాలు వేసుకొని రండి . మీటరుకు ఆప్లై చేసుకోండి అని లబ్ధిదారులకు ఫోన్లు చేసి చెప్పడంతో ఇదే అదనుగా బావించిన కొంత నుంచి కొత్త దోపిడికి తెరలేపారు. లబ్దిదారుడు ఒక్కొక్కరి దగ్గర దరఖాస్తు 100/- రూ. చొప్పున అమ్మి మీటర్ కొరకు అప్లై చేసుకోండి అని చెప్పి వసూలు చేసారు. కాని అక్కడ కరెంటు మీటరు రావాలంటే ఇంకా 3 మాసాలు పడుతుంది అని హౌజింగ్ డిఈ చెప్పుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవతనకలపై హౌజింగ్ డిఈ ని అడిగితే కనీసం సమాదానం ఇవ్వకుండా కోపంగా సమావేశాన్ని బహిష్కరించి వెళ్ళిపోవడం ఇంకా కొత్త అనుమానాలకు తావు కల్గుతుంది. ఇప్పుడు లబ్ధిదారులు మొత్తం అయోమయంలో ఉన్నారు. అసలు మాకు ఇండ్లు వచ్చాయా? లేదా? గౌరవ కలెక్టర్. లబ్ధిదారుల ఎంపికలో జరిగిన నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిన అధికారుల పై కూడ చర్యలు తీసుకోవాలని, అసలు లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని మనవి. ఈ రోజు ఎజెండాలో పొందు పర్చిన అంశాలన్నింటిపైన కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరుగుతుందని జగిత్యాల మున్సిపల్ 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.

## బుగ్గారంలో గ్రామ సభ ఏర్పాటు చేయండి

### ఎంపిడివో కార్యాలయంలో ప్రజల దరఖాస్తు

### పారిపోయిన పంచాయతీ కార్యదర్శి నరేందర్



**బుగ్గారం అక్టోబర్ 09 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారంలో గ్రామసభ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్థులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా సోమవారం వినతి పత్రం తీసుకోకుండా తిరస్కరించి పంచాయతీ కార్యదర్శి నరేందర్ అక్కడి నుండి పారిపోయారు. ఆదివారం బుగ్గారంలో జరిగిన శంఖుస్థాపనలు, మండల కార్యాలయాల గురించి, పోలీస్ స్టేషన్ గురించి, ఆరోగ్య కేంద్రం గురించి, ఇతర కార్యక్రమాల గురించి గ్రామస్థులకు ఎలాంటి సమాచారం లేదని ప్రజలు వాపోయారు. గత గ్రామ సభల తీర్మానాలకు వ్యతిరేకంగా ఆదివారం మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వారు ఆరోపించారు. గ్రామం నుండి మండలాన్ని తరలించే యోచనలో పాలకులు ఉన్నారనీ భావిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనుల విషయం, గ్రామంలో ప్రబలుతున్న జ్వరాలు, ఆదివారం నాటి శంఖుస్థాపన ల విషయంపై, ఇతర అంశాలపై గ్రామ సభలో చర్చించి గ్రామస్తుల నిర్ణయం మేరకు తీర్మానాలు చేయాలని వారు కోరారు. అట్టి తీర్మానాల మేరకే పనులు చేపట్టాలని సూచించారు. గ్రామస్థుల కోరిక మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం వెంటనే అత్యవసర గ్రామ సభ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దసర్తి పూర్ణ చందర్, మాజీ ఎంపిటిసి నగునూరి చిన్న రామ గౌడ్, మాజీ సర్పంచ్ లు కేతి లచ్చయ్య, మసర్తి రాజిరెడ్డి, నీటి సంఘం మాజీ చైర్మన్ పోలంపెల్లి మల్లేశం, గ్రామ అభివృద్ధి కమిటీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కో చైర్మన్ పెద్దనవేని రాగన్న, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోశాధికారి సీగిరి అంజన్న, నగునూరి నర్సాగౌడ్, నగునూరి వెంకన్న, కళ్లెం హన్మంతు, మసర్తి నర్సయ్య, బోనగిరి రాకేష్, భారతపు సంజీవ్, కొడిమ్యాల రాజన్న, బొడ్డు రవి, కప్పల రాజేందర్, ఎస్పీ రామకృష్ణ స్వామి, అక్కల రాజేష్, మాదాసు రాజేష్, కప్పల పోశన్న, జాబు అశోక్, చింతపండు పోషన్న, దసర్తి మైపాల్, దసర్తి పోషన్న తదితులున్నారు.

# 'పిల్లల కోసం' వాలంటీర్ల నియామకానికి సహకరించండి

### ఎన్ఎస్ఎస్ పీఓ వెంకయ్య పిలుపు

**కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** ప్రాథమిక విద్యలో ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం "పిల్లల కోసం కమ్యూనిటీ ఉద్యమం" అన్న పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఈ పథకాన్ని విజయవంతం చేయటానికి అన్ని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వాలంటీర్ల నియామకానికి సహకరించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి మరియు అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే.వేంకయ్య, అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి పట్టణంలో గల ఎమ్మార్సీ భవనంలో సోమవారం మెట్ పల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ) వాసం భీమయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రాథమిక విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని,కరోనా కారణంగా విద్యా ప్రమాణాలు బాగా దెబ్బతిన్నాయని,ఆ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కళాశాల విద్యా కమిషనర్ (సీసీఈ) మరియు పాఠశాల విద్య కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాల మేరకు ప్రభుత్వం "పిల్లల కోసం కమ్యూనిటీ ఉద్యమం" అన్న పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేయటానికి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న చురుకైన విద్యార్థులను వాలంటీర్లుగా నియమించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ ను మరియు రైటింగ్ స్కిల్స్ ను పెంపొందించడానికి ఈ వాలంటీర్లు కృషి చేస్తారని అన్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలుపరచడానికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు హైదరాబాద్ లో సీ సీ ఈ మరియు ప్రభుత్వ పాఠశాల విద్య కార్యదర్శి వాకాటి కరుణ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.ఈ శిక్షణ వల్ల అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వాలంటీర్లను నియమిస్తామని, అందుకోసం ప్రాథమిక విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్న అన్ని పాఠశాలాల్లో వాలంటీర్లను నియమించటానికి ఆయా పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు సహకరించాలని ఆయన సూచించారు.భారత దేశ భవిష్యత్తు మొత్తం ప్రాథమిక విద్యపైననే ఆధారపడి ఉందని, ప్రాథమిక విద్యను పటిష్టం చేయడమే ఈ పథకం ఉద్దేశ్యమని,అందుకోసం వాలంటీర్లను నియమించటానికి సహకరించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు వేంకయ్య,ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.మెట్ పల్లి మండల విద్యాధికారి వాసం భూమయ్య మాట్లాడుతూ,ప్రాథమిక విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్న పాఠశాలల్లో తప్పకుండా వాలంటీర్ల నియామకానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణంతో పాటు మండలంలోని 58 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాత పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు 12, 13తేదీలలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షలో అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జిల్లాలో ఈనెల 12,13వ తేదీలో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా గల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గిడి భాస్కర్ తెలిపారు. అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఒరిజినల్ మరియు తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వారు సూచించిన విధంగా అభ్యర్థులు అటెస్టేషన్ తీసుకోవాలని తెలిపారు. 12వ తేదీన సివిల్ మరియు ఏఆర్ కు ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని, 13వ తేదీన ప్రత్యేక పోలీస్, ఫైర్, ఎక్సైజ్, ట్రాన్స్పోర్ట్ కు ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అభ్యర్థులు తాము ఎంపికైన పోస్ట్ ప్రకారం సంబంధిత తేదీల్లో హాజరై పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

## గణేష్ దుర్గా శరన్నవరాత్రుల కరపత్ర ఆవిష్కరణ



**కోరుట్ల, అక్టోబర్ 09 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో ఆదివారం దుర్గా శరన్నవరాత్రు ఉత్సవాల మంగళ ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా ముంబైలో జరిగే ఇలాంటి ఉత్సవాలను గత 49 సంవత్సరాల క్రితం కోరుట్ల పట్టణంలో ప్రారంభించడం జరిగిందని, త్రిశక్తి మాత ఆలయంలో ప్రతి సంవత్సరం దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దీనికి పట్టణ ప్రముఖులు రాజకీయవేత్తల సహాయ సహకారాలతో దిగ్విజయంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి పట్టణ ప్రజలు రాజకీయవేత్తలు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, టియుడబ్ల్యూజె ఐజేయు143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ గోపాల్, సభ్యులు గంద్ర లింగన్న, కస్తూరి రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, చింత కృష్ణస్వామి, పోతని రాజేశం, పట్టణ ప్రజలు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కోరుట్ల/కథలాపూర్ అక్టోబరు 09 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్ర పటానికిపాలాభిషేకం చేయడం జరిగింది. జాతీయ పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పడంతో మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ టపాసులు పేల్చి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తుల ఉమ మాట్లాడుతూ..... నరేంద్ర మోడీ ప్రకటించిన పసుపు బోర్డుతో రైతులకు లాభం జరుగుతుందని అనేక సంవత్సరాలుగా రైతులు పసుపు పంటకు లాభం జరిగే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో 2019 ఎలక్షన్ల హామీగా ఇచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్ వారి చొరవతో మరియు రైతుల చెరువుతో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల రైతుల కలను నిజం చేస్తూ ప్రధానమంత్రి మోడీ గారు ప్రకటన చేయడం చాలా సంతోషం అనేకమంది రైతులు 2019 ఎలక్షన్లలో నామినేషన్లు వేసి భారతదేశ దృష్టిని నిజామాబాద్ పార్లమెంటుపై పడేలా చేసిన రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌరవ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఇచ్చిన మాట ప్రకారం కష్టపడి పసుపు బోర్డు సాధించడం గొప్ప విషయం అరవింద్ అనేక సందర్భాల్లో రైతులతో ఉంటూ ఈ బోర్డ్ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం వెంటనే నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి రైతులకు చెరుకు పండించుకునే విధంగా మేలు చేయాలని లాభసాటిగా ఉన్న చెరుకును రైతులందరూ సాగు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు నరెడ్ల రవి, ఎంపీ అభ్యర్థి ఏనుగు తిరుమల్ రెడ్డి, బిజెపి నాయకులు బండ అంజయ్య, వినోద్ రెడ్డి ప్రకాష్, గాంధారి శ్రీనివాస్, రాచమడుగు వెంకటేశ్వరరావు, గంద్ర విజయరావ్, మల్యాల మారుతి, వినోద్ జలంధర్ రెడ్డి, కిషన్ రెడ్డి, లోక్య నాయక్ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 09 (ప్రజామంటలు):** హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గారి సమక్షంలో ఈరోజు ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామ బిజెపి పార్టీకి చెందిన యువకులు దాదాపు 20 మంది బిఆర్ ఎస్ ప్రభుత్వ పథకాలకు ఆదర్శకులై హుస్నా బాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ నివాసం హన్మకొండలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువకులు పెద్దలు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలిపారు రాబోవు రోజుల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయవలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ భాస్కరరావు ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు గ్రామశాఖ అధ్యక్షులు సదానందం మండల కార్యదర్శి జెడ్సన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### కనీస వేతనం రూ. 18, 000 నిర్ణయించాలి

### ప్రభుత్వం ఆశా వర్కర్ల సంఘానితో చర్చించకపోవడం బాధ్యతారాహిత్యం

### వడ్డేపల్లి మల్లేశం

**హుస్నాబాద్ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** వైద్యరంగంలో ఆశా వర్కర్ల పాత్ర అత్యంత కీలకమైనది పలు రకాల సేవా కార్యక్రమాల సందర్భంగా 9 నుండి 5 గంటల వరకు వీరితో వెట్టి చాకిరి చేయించుకుంటూ చాలీచాలని వేతనంతో ఈ చిరు ఉద్యోగుల పైన ప్రభుత్వము సాచివేత వైఖరిని అవలంబించడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలి అని సామాజిక రాజకీయ విశ్లేషకుడు, బీసీ సంఘాల నాయకుడు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వడ్డేపల్లి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్ లో కొనసాగుతున్న ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి వారి ఉద్యమానికి పోరాటా నికి సంఘీభావం ప్రదర్శించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం తన మంత్రులకు శాసన సభ్యులకు ఇష్టారాజ్యంగా వేతనాలు పెంచుకోవచ్చు కానీ చిరు ఉద్యోగులకు న్యాయబద్ధమైన వేతనాలను పెంచడానికి ఆటంకం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఆశా వర్కర్లు చేస్తున్న డిమాండ్ న్యాయసమతమైనది. వెంటనే ఆశా వర్కర్ల సంఘానితో సమావేశమై వాళ్ల డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వడ్డేపల్లి మల్లేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . సెప్టెంబర్ 25, 2023 నుండి గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ వర్గాల నుండి స్థానిక శాసనసభ్యుల నుండి కూడా స్పందన లేకపోవడం బాధ్యతా రాహిత్యం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . సేవారంగంలో పని



చేస్తున్న వీరికి పనితో ముడి పెట్టకుండా హెచ్ వేతనాన్ని ఇచ్చి వైద్యరంగంలో జాంచార్ట్ నిర్ణయించి వీరి సేవల వినియోగించు కోవడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా సౌకర్యం , హెల్త్ కార్డులు సరఫరా చేయాలని చేస్తున్న డిమాండ్లో ఎంతో న్యాయం ఉన్నదని చిరు ఉద్యోగుల పైననే ప్రభుత్వము యొక్క బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించవలసిన అవసరం ఉన్నదా? అని ఆయన ప్రశ్నించారు . కనీసం ఇప్పటివరకు స్థానికంగా ఉన్నటువంటి అధికార పార్టీ శాసనసభ్యులు కూడా నిరవధిక సమ్మె శిబిరాలను సందర్శించకపోవడం విడ్డూరమని గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతోపాటు సబండ వర్గాలకు చెందినటువంటి ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం దారుణమని ఆయన ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. స బ్బండ వర్గాల సమస్యలను పరిష్కరించడానికి ఉన్నటువంటి ప్రభుత్వం ఈ రకమైనటువంటి నిరంకుశ వైఖరిని కనబరచడం సరైనది కాదని వెంటనే చర్చలు జరిపి వాళ్ల డిమాండ్ ను పరిష్కరించాలని తద్వారా ప్రభుత్వం తన నిబద్ధత చాటుకోవాలని ఈ సందర్భంగా సామాజిక రాజకీయ విశ్లేషకుడు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నేత హుస్నాబాద్ వడ్డేపల్లి మల్లేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుని ఎన్నిక



**ఎల్కతుర్తి అక్టోబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా హింగే భాస్కర్ ని నియమించారు. భాస్కర్ మాట్లాడుతూ.... రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నాకు నియమించిన పాకాల శ్రీధర్ రావు, వరికెల కిషన్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, బిసి సంఘం మండల అధ్యక్షులు పిరోజి ఆరేపల్లి, ఉపసర్పంచ్ రమా సమ్మయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోవిందారం పల్లె ధవాఖాన భూమి పూజ

**మేడిపల్లి అక్టోబర్ 09 (ప్రజామంటలు):** గోవిందారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరి చేసిన, పల్లె ధవాఖాన 20 లక్షలు రూపాయలతో మంజూరైన పల్లె ధవాఖానకు భూమి పూజ చేసిన గ్రామ ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్, పసునూర్ సర్పంచ్ లచ్చునాయక్, మాజీ ఎంపీటీసీ రవి, భగవంతం, సింగిల్ విండో డైరెక్టర్ దిలీప్ రావు, మార్కెట్ డైరెక్టర్స్ తిరుమల్, రమేష్, వార్డ్ మెంబర్స్ తిరుపతి, రాజిరెడ్డి, స్వామి భూమరాజం, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దీని నిర్మాణంతో మూడు గ్రామాల ప్రజల వైద్యం భాధలు తీరుతాయని గ్రామ ప్రజలు సంతోషపడుతున్నారు.



prajamantalau daily pages (10-10)_times of varha main (13-2).qxd 10/10/2023 5:08 AM Page 5



# ఎన్ఎస్వీ కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల

## కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు




**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** ఎన్ఎస్ వి కో ఎడ్యుకేషన్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బీబీఏ మరియు బీకాం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శోధక్-2క23 వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల కరస్పాండంట్ శ్రీ యాదా రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతం నుండి కార్పొరేట్ స్థాయిలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నటువంటి కోర్స్ ఏదైనా ఉంది అంటే అది కామర్స్ అండ్ మేనేజ్మెంట్ అని అలాంటి కోర్సును మీరు ఎంచుకున్నారు. కాబట్టి రేపు రాబోయే రోజులలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలలో మేనేజర్స్ గా ఎదగాలని అలాగే కామర్స్ ప్రపంచ స్థాయిలోనే అత్యధిక మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న కోర్సులుగా బిబిఏ, బికాం కంప్యూటర్ ఉన్నాయని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోనే అత్యధిక అడ్మిషన్స్ తో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న కళాశాలగా మన జగిత్యాల డిగ్రీ కళాశాలలు ముందంజలో ఉన్నాయని ఎన్ఎస్వి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఈ మధ్య విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ యువత ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తన ఉన్నతమైన భవిష్యత్తు వైపు ఆలోచిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వారి తల్లిదండ్రులకు మరియు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే రాబోయే రోజులలో ఏ రంగం లో చూసిన జగిత్యాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇంతటి చక్కటి స్వాగతోత్సవ వేడుకలను నిర్వహించిన సీనియర్ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ.... ఒకప్పుడు కామర్స్ తీసుకున్న విద్యార్థులను చిన్నచూపు చూసేవారు కానీ ఈరోజు ప్రపంచ స్థాయిలోనే ప్రఖ్యాతిగాంచిన కోర్స్ ఏదైనా ఉందంటే అది కామర్స్ మరియు మేనేజ్మెంట్ కోర్సే కాబట్టి మీరు ఇలాంటి కోర్స్ తీసుకున్నందుకు గర్వపడాలని కామర్స్ కు కేవలం మార్కెట్కు రంగంలోనే కాదు ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంలో కూడా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అట్టి ఉద్యోగాలకు సరిపడే నాణ్యమైన విద్యను మీరు అభ్యసించాలని కళాశాలలో ప్రత్యేకంగా నిర్వహించే టాస్క్ మహేంద్ర ప్రైడ్ లాంటి ప్రత్యేక కోచింగ్లలో కచ్చితంగా మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ సాంస్కృతిని ఉట్టిపడేలా బోనాల పండుగ సాంగ్ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ఉట్టిపడేలా ఒక నాటిక ద్వారా సమాజ శ్రేయస్సు కోరే మరెన్నో సందేశాత్మక పాటల ద్వారా సీనియర్ జూనియర్ విద్యార్థులు స్వాగతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టికార్యక్రమం ఎన్ఎస్వి కో ఎడ్యుకేషన్ ప్రిన్సి పాల్ మునిందర్ రెడ్డి, ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఆర్కెపిజి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంకై పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ



**కొడిమ్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని పద్మశాలి సేవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గతంలో ఉన్న సంఘం పెద్దమనుషులు తెలిపిన ఏమనగా ప్రభుత్వం వారు 1999లో మార్కండేయ టెంపుల్ కోసం కేటాయించిన స్థలం అంగడి బజారు (పోలీస్ హెడ్ క్వార్టర్స్) పక్కన గల మార్కండేయ స్థలంలో అందరి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి ముందుగా శివలింగం ఏర్పాటు చేసి (మార్కండేయ గుడి) చిన్న షెడ్డు వేయడం జరిగినది. గ్రామంలోని కుల బంధువులు అధిక సంఖ్యలో ఇట్టి స్థలానికి ప్రతి ఇంటి నుండి సభ్యులు కుంకుమ పసుపు కొబ్బరికాయలతో వచ్చి దైవ దర్శనం చేసుకుని కొబ్బరికాయ కొట్టి దైవ దర్శనం చేసుకున్నారు. గ్రామంలోని నాయకులు, జెడ్పిటిసి ఎంపిటిసి వార్డు సభ్యులు గ్రామ సభ్యులు సింగిల్ విండో చైర్మన్లు గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కార్యవర్గం తష్ట అధ్యక్షులు కార్యవర్గం యువజన సంఘం అధ్యక్షులు కార్యవర్గం కుల బాంధవులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ గౌడ సంఘం భవనానికి శంకుస్థాపన



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** గొల్లపల్లి రోడ్డులో రూ. 10 లక్షల నిధులతో జగిత్యాల పట్టణ గౌడ సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్, జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తిరుపతి గౌడ్, పెరుమండ్ల రామకృష్ణ, కాసారపు రాజన్న, నాయకులు అంజయ్య, భూమా గౌడ్, ప్రసాద్, రంగు మహేష్, రాగుల రాజు, శ్రీదర్, తిరుపతి, మల్లేశం గౌడ్, ఏఓ శ్రీనివాస్, బి అర్ ఎస్ పార్టీ, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్

### రాష్ట్ర అధ్యక్షులుగా అంబాల ప్రభాకర్ ఎన్నిక




**జమ్మికుంట అక్టోబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఎ) దిల్ షుక్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో, వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరు యాదయ్య వ్యవస్థాపక సభ్యులు జాన్ కుమార్, వెంకటమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఎ) రాష్ట్ర అధ్యక్షులుగా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ తను 2016 నుండి గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఎ) ఏర్పడ్డ నుండి గత ఏడు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టి , బి.సి మైనార్టీ , జనరల్ గురుకులాలలో పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రతి సమస్యను ప్రభుత్వం , అధికారుల దృష్టికి తీసుక పోతు అనేక సమస్యలను పరిష్కారం చేశామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో ఆయన కోసం పే బ్యాక్ టు ద సొసైటీ (టైం, టాలెంట్, ట్రెజరీ) తన జాతిలో పుట్టి అభివృద్ధి చెందిన ప్రతి వారు తన జాతి విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులకు రిజర్వేషన్ వల్ల వచ్చే ఫలాలను అందేలా చూస్తూ ముందు సాగుతున్నామని అన్నారు. కావున రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ గురుకులాల్లో చదివిస్తున్నటువంటి తల్లిదండ్రులు అందరు కూడా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ డిజిపిఎ సంఘాలతో కలిసి రావాలని తమ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లను పరిష్కారం అయ్యే విధంగా సంఘటితంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందుర్తిలో పలు దుర్గామాత ఉత్సవ కమిటీల ఎన్నిక





**చిగురుమామిడి అక్టోబర్ 09 (ప్రజామంటలు):** మండలంలోని ఇందుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇందుర్తి శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీలు అధ్యక్షునిగా కూన సంతోష్ కుమార్, ఉపాధ్యక్షునిగా అనగోని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాదె రఘునాథ్ రెడ్డి లను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు నిత్య అన్నదానం కార్యక్రమ ఇంఛార్జిగా భీమర లక్ష్మణ్ తోపాటు కమిటీ కార్యవర్గ సభ్యులు గా నిడిగొండ రమేష్, వెనిశెట్టి కిషన్, పుల్లూరి శ్రీనివాస్, కొడకండ్ల సాంబమూర్తి, గుమ్మడి బాలయ్య, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే గ్రామంలో మరో దుర్గామాత తాటిచెట్ల వద్ద నిర్వహించే దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా అందేసారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి సంవత్సరం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. వీరి ఎన్నిక పట్ల గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి, ఎంపీటీసీ అందే స్వప్న చిన్న స్వామి, ఉపసర్పంచ్ తోట సతీష్, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు, యువకులు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ బంధు పథకాలకు ఆశ పడకండి

### త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది



**జమ్మికుంట అక్టోబర్ 09 (ప్రజామంటలు):** దళితబంధు, గృహలక్ష్మి, ,డబుల్ బెడ్రూమ్, మైనారి టీ బంధు, బీసీ బంధు, ఎరుకల బంధు, నిరుద్యోగ భృతి కోసం ఆశపడే నా తెలంగాణ ప్రజలా రా .. ఇకనైనా మేలుకో- నీబంధు కథ కంచికి చేరింది. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేసింది అంటూ సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సజ్జు ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఇది అంతా కేసీఆర్ జిమ్మిక్కు లు.. మీరు అందులో పావులుగా మారకండి..!! సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమలు, ఎవరైనా ఈ బంధుల కోసం అధికార పార్టీ వాళ్లకు మామూళ్లు ఇచ్చి ఉంటే వెంటనే వసూలు చేసుకోండి. మన ప్రాంత భవిష్యత్ కోసం త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పేదలకు న్యాయం చేస్తుంది. మీ భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం తీసుకుంటారని హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సజ్జు ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పోడేటి బిక్షపతి, కాంగ్రెస్ ఎస్ టీ సెల్ అధ్యక్షులు సూర్యం పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ శ్రీ ప్రభాకర రావు

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయండి : డిటీఎఫ్ కమిటీ



**జమ్మికుంట అక్టోబర్ 09 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డిటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా మహాసభల పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డిటీఎఫ్ 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజితోత్సవ మహాసభలు ఈ నెల అక్టోబర్ 15,16,17 వ తేదీలలో మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంగా జరుగనున్నాయని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యా మహాసభలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటి మెంబర్ సంపత్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు వేణు, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, జిల్లా కౌన్సిలర్లు, సమ్మిరెడ్డి, వెంకట్రాజం, ఉపాధ్యాయులు శంకర్, మారుతి, ప్రసాద్, నాగరాజు, మల్లయ్య, రాజు, ఆఫ్జన్, శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



సారంగాపూర్ మండల కేంద్రంలో 7 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, సర్పంచ్ రాజేందర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోడేటి శేఖర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సుధాకర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిదులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజం హత్య కేసు

### 9 మంది నిందితులపై పీడీ యాక్ట్ అమలు

### నిందితులకు కరీంనగర్ జైల్లో పీడీ ఉత్తర్వులు అందజేత



**జగిత్యాల/ కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** కోరుట్ల కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజం హత్య కేసులో 9 గురు నిందితులపై ఈ రోజు పీడి ఆక్ట్ అమలు చేయడం జరిగిందని పీడి ఆక్ట్ నమోదు చేసిన ఉత్తర్వుల కాపీని నిందితులకు కరీంనగర్ జైల్లో అందజేసి వారిని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు. పీడీ యాక్ట్ నమోదు చేసిన నిందితుల వివరాలు: 1. విత్తనాల నాగరాజు తండ్రి పోతరాజు, 2. విత్తనాల తిరుపతి తండ్రి పోతరాజు 3. కాసుల వంశీ ప్రసాద్ తండ్రి గంగారెడ్డి, 4. పిల్లి సత్యనారాయణ తండ్రి రాములు, 5. గుడ్ల విశాల్ తండ్రి పుండరికం, 6. కాసుల మధుమోహన్ తండ్రి గంగారెడ్డి, 7. మర్త నరసింహ తండ్రి బాబు, 8. మారుపాక ప్రభాస్ తండ్రి అంజయ్య, 9. శ్రీరాముల దీపక్ తండ్రి అశోక్. తేదీ: 08-08-2023 రోజున కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా కి ఎదురుగా ఉన్నటువంటి శంకర్ టీ స్టాల్ నందు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి మాస్క్ ధరించి టీ తాగడానికి వచ్చిన స్థానిక కోరుట్ల కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజంపై కత్తులతో ఒక్కసారిగా దాడి చేసి మోటార్ సైకిల్ పై పారిపోయినారు. గాయాల పాలైన లక్ష్మీరాజంను కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అదే రోజు మృతుని భార్య పోగుల ఉమారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు 9 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది ఇందులో 9 మందిని పైన ఈరోజు పీడి యాక్ట్ నమోదు చేయడం జరిగింది. నియంత్రణ చట్టం 1986 (చట్టం సంఖ్య 1/1986), తెలంగాణా నియంత్రణ చట్టం ( సవరణ చట్టం సంఖ్య 13/2018) ప్రకారం వీరు నేరాలకు పాల్పడే నేరస్తుని గా నిర్ధారించి, వీరి బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి. యాక్ట్ పెట్టడం జరిగింది పై నిందితులు సాధారణ ప్రజల మనసుల్లో భయాందోళనను సృష్టిస్తూ శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తూ ప్రజా జీవనంపై ప్రతికూల ప్రభావం కలిగిస్తూ మరియు ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టించి శాంతిభద్రతలకు మరియు సామాజిక శాంతికి భంగం కలిగిస్తున్నారు. ఇట్టి నిందితులపై గతంలో కేసులు నమోదు కావడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రవీంద్ర రెడ్డి, కోరుట్ల సీ.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మహిళ సంఘ భవనం, హెల్త్ సబ్ సెంటర్ లకు భూమిపూజ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 09 (ప్రజమంటలు):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల కొత్త బస్టాండ్ వద్ద మహిళా సంఘ భవనం , హెల్త్ సబ్ సెంటర్ కు భూమి పూజ నిర్వహించిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత సత్యనారాయణ. ఇట్టి కార్యక్రమంలో జడ్పిటిసి భారతి రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బి ఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.



హైదరాబాద్ బస్ భవన్ లో టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి..

## ఎన్నికల నియమావళిపై అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా ఎస్పీ భాస్కర్




**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** రాబోయే శాసనసభ ఎలక్షన్స్ కు ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించిన సందర్భంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్ అధికారులు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....రాబోయే శాసనసభ ఎలక్షన్స్ కు ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించిన సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో 5 నియోజకవర్గాల పరిధిలో ఉండటం జరిగిందని ఇప్పటికే ఎన్నికల విధులకు సంబంధించి పోలీస్ సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని . ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించిన అంశాలపై ఎస్పీ గారు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్ కి వారికీ అవగాహన కల్పించారు. రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు, స్వతంత్ర అభ్యర్థులతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. ఈ టీమ్స్ తరచూ వాహనాలు తనిఖీ చేస్తూ ఉండాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద ఏదైనా వైలేషన్ జరిగిందని ప్రజల నుండి గాని మరి ఇతర మాధ్యమాల ద్వారా గాని సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలని సూచించారు. ఈ యొక్క టీమ్స్ ముఖ్యంగా డబ్బు, మద్యం, గిఫ్ట్, గంజా, మరే ఇతర ప్రలోభాలకు గురిచేసి వస్తువులు రవాణా జరిగిన గుర్తించే విధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర రావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర రావు, ఆర్ఐ జానీ మియా, ఎఫ్ ఎస్ఎస్ టీ , ఎస్ఎస్టి సిబ్బంది పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలం లో కెసిఆర్ క్రికెట్ కిట్ పంపిణీ చేసిన సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ. పాల్గొన్న జెడి సుమన్. క్రికెట్ టీం యూత్ సభ్యులు

# బీ.ఎస్.పి. టికెట్ నాకే ఇవ్వాలి..

## కష్ట కాలంలో పార్టీని పట్టుకొని ఉన్నాను

### బీ.ఎస్.పి. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి మారేపల్లి మొగిలయ్య



**జమ్మికుంట అక్టోబర్ 09 (ప్రజామంటలు):** హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మారపల్లి మొగిలయ్య తెలియజేయునది ఏమనగా 2018 డిసెంబర్. జనరల్ ఎలక్షన్ లో బహుజన సమాజ్ పార్టీ లోనికి చేర్చుకొని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినారు. అప్పుడు నేను గెలవనని తెలిసి ఉన్నా కూడా ఎమ్మెల్యేగా బీఫామ్ తీసుకొని అంకితభావంతో నేను దొడ్డి సమ్మయ్య రాష్ట్ర కార్యదర్శి ఇరువురం కలిసి ప్రచారం చేశాం. కానీ గత 75 సంవత్సరాల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎందరో ఎమ్మెల్యే గా పోటీ చేశారు. కానీ ఎవ్వరూ పార్టీ గురించి పట్టించుకోలేదు. పార్టీని ప్రజల వద్దకు వెళ్ల కుండా నిమ్మకు నీరు కట్టినట్టు ఉన్నారు. కానీ 2018 నేటి వరకు బిఎస్పీకి జనా కళ్యాణ్ రూపంలో కేంద్రానికి గత ఐదు సంవత్సరాల నుండి డబ్బులు పంపిస్తూ పార్టీలో ఉన్న నాయకులకు ఆర్థిక సాయం చేస్తూ నా డబ్బు ఇప్పటికి 30 లక్షలు ఖర్చు పెట్టాను. ఆర్ఎస్పీ వచ్చిన తర్వాత అనేకమైన మీటింగ్లకు జనాలను తరలించాను డబ్బు ఖర్చు పెట్టాను. ఇప్పటివరకు నా టైము. టాలెంట్. ట్రెజర్. ఇస్తూ పని చేస్తూనే ఉన్నాను. బీఎస్పీ అంటే మొగిలి సార్ మొగిలి సార్ అంటే బిఎస్పి అనే నా పేరు సబ్బండ జాతికి వెళ్లిపోయింది. దళిత సంఘాలు నన్ను ప్రేమించే వాళ్ళు బీఎస్పీ అభిమానులు బీసీ అభిమానులు క్రైస్తవ సోదరులు మొగిలి సార్కు ఎంఎల్ఏ టికెట్ ఇవ్వకపోతే బీఎస్పీ పార్టీ మోసం చేసినట్టే అని ప్రజలు భావిస్తున్నారు. నాడు జనరల్ సిటీ కదా నాడు 2018 లో ఎందుకు ఇచ్చారు? నాకు ఇప్పుడు ఎందుకు ఇవ్వరు దానికి కారణం చెప్పాలి. మీరు 2018 లో జనరల్ సీట్ అయిన ఇచ్చారు కదా! ఎస్సీ సమాజానికి చెందిన నేను బీఎస్పీ పార్టీలో ఎవరు లేనప్పుడు త్యాగం చేశాను కదా? త్యాగం చేసే మనిషికి టికెట్ ఇవ్వకపోతే. సామాజిక ద్రోహం అవుతుంది. అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ కు తెలియజేస్తున్నాను. నాకు టికెట్టు ఇవ్వకుంటే ప్రత్యాన్యాయ ఆలోచన చేయవలసి ఉంటుంది. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు. చీఫ్ కోఆర్డినేటర్లకు. కోఆర్డినేటర్లకు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యదర్శులకు హుజురాబాద్ అసెంబ్లీ నాయకులకు హుజురాబాద్ అసెంబ్లీ బహుజన అభిమానులు మారేపల్లి మొగులయ్య కి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నా వయస్సు రీత్యా నాకు ఎమ్మెల్యే చివరి అవకాశం ఇవ్వాలని కోరుచున్నాను.

## విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ వీర శౌర్య జాగరణ యాత్ర



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాల మడలేశ్వర దేవాలయం నుండి గడియారం మీదుగా తహసిల్ చౌరస్తా నుండి శుభమస్తు గార్డెన్ (టౌన్ హాల్) వరకు హిందూ బంధువులందరితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి టౌన్ హాల్ లో ముగింపు కార్యక్రమాన్ని ముఖ్యవక్తంగా వచ్చినటు వంటి తెలంగాణ సంఘటన మంత్రి ముడుపు యాది రెడ్డి మాట్లాడుతూ యువత దేశం కోసం ధర్మం కోసం పోరాడాలని అదేవిధంగా రామ జన్మభూమి కోసం మన కరసేవకు ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని రాబోయే రోజుల్లో దేశం బాగుండాలంటే దేశం కోసం పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని ఆనాడు నైజం అరాచకాలను ఎదిరించి పోరాడైనటువంటి మహనీయులను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు . మన ధైర్యం శౌర్యం ఉదాహరణ చెప్పుకుంటూ యువతను మేల్కొలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిన పద్మాకర్, ఉపాధ్యక్షులు తుకారం కార్యదర్శి గజం రాజు, కోశాధికారి మామిడాల రాములు, సహ కార్యదర్శి గాజోజు సంతోష్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్, కార్యదర్శి గణపతి నరేందర్, నగర ఉపాధ్యక్షులు తౌట్ రాంచంద్రం, హిందూ బంధువులు, అందరూ పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్న సైకాలజిస్ట్ జ్యోతి రాజా



**సికింద్రాబాద్ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** సాహిత్యం, కళా, సేవా రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ పురస్కారాలను సృజన ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ప్రముఖుల చేతుల మీదుగా అందచేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ జ్యోతిరాజా కు ఎక్స్ లెన్స్ అవార్డును అందచేశారు. శ్రీదీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థులకు , యువతకు అనేక వ్యక్తిత్వ వికాశ కార్యక్రమాలను నిర్వహిస్తూ, టీవీ, ప్రసార మాధ్య మాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న దీప్తి రాజాను పలువురు ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, శ్రీదైవజ్ఞశర్మ, రాజా నరసింహారావు, రాజేంద్రకుమార్, సెక్రటరీ ఎం.రాజేశ్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి అనుమతి పత్రాలను అందజేసిన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి



**చిగురుమామిడి అక్టోబర్ 09 (ప్రజా మంటలు):** మండల కేంద్రంలోని రైతు వేదికలో చిగురుమామిడి మండలంలోని 13 గ్రామాలకు చెందిన 271 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి అనుమతి పత్రాలను ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్, ఎంపీటీసీలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవారి ఇంటి నిర్మాణానికి అండగా నిలిచే ఉద్దేశంతోనే తెలంగాణ లోని నిరుపేదలకు తమ సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసయ్య, సర్పంచులు, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు మిట్టపెల్లి మల్లేశం,ఎంపీటీసీలు, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సాంబారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనుమతి పత్రాలు పొందిన లబ్ధిదారులు హుస్నాబాద్ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పంట తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన సదస్సు

### నిర్వహించిన నాగార్జున కంపెనీ



**తరిగొప్పుల అక్టోబర్ 9 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికలో నాగార్జున కంపెనీ తరపున పంట తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున ఎన్ఎసిఎల్ కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.... మిరప పంటలో నల్లి వల్ల వచ్చే ఆకు క్రింద ముడుత నివారణకు బూసి 200 గ్రామ్స్, వాతావరణ ఒత్తిడి తట్టుకొని పూత కాయ రాలకుండా అటానిక్ 250 ఎంఎల్ పిచికారి చేయాలని, వివిధ రకాల రసం పీల్చు పురుగు లైన తెల్ల దోమ, పచ్చ దోమ తామర పురుగు నివారణకు పెస్ట్ లాక్ అనే క్రిమి రసాయనాన్ని ఎకరాకు 400 ఎంఎల్ పిచికారి చేయాలని సూచించారు. వరిలో వచ్చు పామ్ పొడ తదితర తెగుళ్ల నివారణ సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ అవినాష్ రెడ్డి, టెరిటరీ మేనేజర్ శ్యాంసుందర్, కంపెనీ స్టాఫ్ జి. సంపత్, జె. సంపత్, జంపన్న, రైతులు సుంకరి రాజు, ఎంగల్లి మల్లేశం, గొలుసుల రాజు, చిలివేరు సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో హోరాహోరీగా జరిగిన మత్స్య పారిశ్రామిక సంఘ ఎన్నికలు





**చిగురుమామిడి అక్టోబర్ 09 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సంగం ఎన్నికలు సోమవారం వారి సంఘ కార్యాలయంలో నిర్వహించారు. గత వారం రోజులుగా సంఘంలోని గాగిరెడ్డిపల్లి గునుకులపల్లి ఇందుర్తి గ్రామాల మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు సంఘ ఎన్నికలకు నామినేషన్ వేసి కొందరు విరమించుకోగా 9 మంది డైరెక్టర్ స్థానాలకు 19 మంది అభ్యర్థులు భారీలో నిలిచి స్థానిక సంస్థల ఎన్నికల వలె బ్యాలెట్ పేపర్ తో ప్రచారం నిర్వహించారు. ఈరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన పోలింగ్లో 140 మంది సభ్యులు ఓట్లు వేశారు. 9 మంది డైరెక్టర్లు అత్యధిక ఓట్లతో గెలిచిన వారిలో మొదటినుండి 8 మంది అభ్యర్థులు మెజార్టీతో గెలవగా 9 డైరెక్టర్ అభ్యర్థిగా కూనచులపల్లికి చెందిన కూన బాలయ్య, కూన చిన్న బాలయ్య కు ఇద్దరికీ కూడా 47 ఓట్లు రాగా ఎలక్షన్ ఆఫీసర్ డ్రా తీయగా 9వ డైరెక్టర్గా కూన బాలయ్య డ్రాలో గెలుపొందారు. అనంతరం ఎలక్షన్ ఆఫీసర్ ఏ. కర్ణ ను కుమార్ గెలుపొందిన డైరెక్టర్లకు కూన వెంకటేశం, బొల్లి రాజయ్య, కన్నం కనుకయ్య, గట్టు శ్రీనివాస్, కూన సంపత్ కుమార్, బరిగెల లక్ష్మణ్ (లక్ష్మయ్య), గట్టు బాబు, కున ముత్తయ్య, కూన బాలయ్య, నియామక పత్రాలను అందజేశారు. మంగళవారం అధ్యక్ష స్థానానికి ఎలక్షన్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై బండి రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఏదిఏమైనాప్పటికిని ఇందుర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘ ఎన్నికలు స్థానిక సంస్థల పోలింగ్ వలె భారీ జన సందోహం మధ్య ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. అనంతరం గెలుపొందిన అభ్యర్థులను వారి వారి మద్దతుదారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇందుర్తి గంగపుత్రుల తరపున డైరెక్టర్ గా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కన్నం కనకయ్య భారీ మెజార్టీతో గెలుపొందగా వారి కుల బంధువులు బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరిపారు. అనంతరం అధ్యక్ష స్థానానికి పోటీ చేసే ఆశావాహులు ఎవరికి వారే ప్రయత్నాలు చేయడం గమనార్హం. ఎలక్షన్ల ఆఫీసర్లుగా ఏ. కర్ణం కుమార్, అనిల్ కుమార్, ఎస్. ప్రదీప్ సింగ్, నాగుల మనోజ్, పోతర వేణి లింగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనులలో అవకతవకలు

### కులాల పేరుతో అభివృద్ధి పనులకు నిరాశ



**సైదాపూర్ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల్ బొమ్మకల్ గ్రామం గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామసభ ఉన్నదని తెలిసినా కూడా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, గ్రామసభకు రాకపోగా ఎస్సీ కాలనీ గొల్లపల్లి గ్రామ అభివృద్ధి పనులకు ఆటంకాలుగా చేస్తున్నారని గ్రామ అధ్యక్షుల ముందు పరిష్కరించుకోవలసిన విషయాలను విచారించాలని, గ్రామ సభలో పాల్గొన్నటువంటి ఎస్సీ కాలనీ గొల్లపల్లి ప్రజలు సర్పంచ్ మరియు పాలకవర్గం అందుబాటులో లేక ఎస్సీ కాలనీ గొల్లపల్లి ప్రజలు ప్రత్యేక గ్రామపంచాయతీ తీర్మానాన్ని గ్రామసభలో ఆమోదింప చేయడానికి ప్రజలు వచ్చిన్నప్పటికి గ్రామసభ నడపడానికి సభ అధ్యక్షులు (సర్పంచ్' ఉప సర్పంచ్) లేక గ్రామ సభ రద్దయినట్లు కార్యదర్శి తెలపగా... ప్రత్యేక గ్రామపంచాయతీకి సంతకాల సేకరించి కార్యదర్శి ఇచ్చి గ్రామసభ వాయిదా కావడం తో నిరాశతో వెనదిరిగిన ఎస్సీ కాలనీ గొల్లపల్లి ప్రజలు ఇప్పటికైనా ఈ బొమ్మకల్ గ్రామానికి రెండవ గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానాన్ని ఇకముందునైన కొనసాగించాలని ఆశాభవాన్ని గొల్లపల్లి గ్రామస్తులు ఎస్సీ కాలనీ ప్రజలు కోరారు.

## జగిత్యాల, టిఆర్ నగర్ సబ్ స్టేషన్ పరిధి గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** నేడు మంగళవారం 33కె వి మల్యాల ఫీడర్ లో లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. కావున ఇట్టి ఫీడర్ మీద ఉన్న టి ఆర్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో గల ధరూర్. టి ఆర్ నగర్, నర్సింగాపూర్ మరియు వంజరిపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిలిపివేయడం జరుగుతుంది.. కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించగలరని ఏడిఈ/ టౌన్/ జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## దద్దరిల్లిన ముదిరాజ్ ల ఆత్మగౌరవ సభ

### టికెట్లు ఇచ్చిన వారికే ముదిరాజ్ ల మద్దతు

### ఆలిండియా ముదిరాజ్ నేత పొట్లకాయల



**సికింద్రాబాద్ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభ బ్రహ్మాండంగా విజయవంతమైందని, రాష్ట్రంలోని నలుమూలాల నుంచి వచ్చిన లక్షలాది మంది ముదిరాజ్ లతో తమ ఐక్యత మరోసారి చాటామని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మీడియాతో మాట్టాడుతూ..దశాబ్దాల తరబడిగా ప్రభుత్వాల నిరాదరణకు గురిఅవుతూ, అన్ని రంగాల్లో వెనకబడిపోతున్న ముదిరాజ్ ల ఓపిక నశించిందని, ఇక పోరాటమే శరణ్యమనే నిర్ణయానికి వచ్చామన్నారు. అడుక్కునే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలనే వాదన ప్రతి ముదిరాజ్ లో బలంగా నాటుకుపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ టికెట్లు కేటాయించిన వారికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఇక ముదిరాజ్ లు సమిష్టిగా ఎటు మద్దతిస్తే, ఆ పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సమావేశంలో ముదిరాజ్ సంఘ నాయకులు శ్రీనివాస్ రాజ్, బాలకృష్ణ, ఎం. సురేశ్, ఎల్. రమణ, అశ్విని, పృథ్వీరాజ్, విజయ్ కుమార్, వరుణ్ తేజ్, కాంచన మాల, నాగరాజు, గంగాధర్ లు పాల్గొన్నారు.

## డీడీఎన్ సమావేశం




**కోరుట్ల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** వెల్గటూర్, ఎండపల్లి, ధర్మారం ధూప దీప నైవేద్యాలు సమావేశం శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు అర్చకులు అందరూ సామూహికంగా ఏ రోజు దుర్గాష్టమి విజయదశమి పండుగ లు జరుపుకోవాలని చర్చించి ఏకగ్రీవంగా అక్టోబర్ 14 న శనివారం అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ 15 అక్టోబర్ ఆదివారం శవర్నవరత్నాలు దుర్గ ప్రతిష్టాపన చేసుకోవాలని దుర్గాష్టమి అక్టోబర్ 23 ఆదివారం రోజున బతుకమ్మ, నిమజ్జనం అక్టోబర్ 23 న సోమవారం శ్రవణ నక్షత్ర యుక్త దశమి తీయందు దసరా సెమీ పూజ ఆయుధపూజ నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహించడానికి కాట్నపల్లి కృష్ణ శర్మ చెరుకుపల్లి ఉపేంద్ర శర్మ ఎడ్లపల్లి రాజశేఖర్ శర్మ పదిరె నారాయణరావు వకుళాభరణం నరసింహ స్వామి తిరుక్కోవాల స్వామి ఆరుట్ల రంగాచారి ఈదుల వాడి వినయ్ శర్మ పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి బండవరం నరసింహమూర్తి శ్రీరామోజి రవితేజ కొండపల్లి శరత్ బాబు సముద్రాల సీతారామాచార్యులు కొండపలకల కోదండరాం జక్కాపురం లక్ష్మి. ఈ సమావేశం అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి సమక్షంలో వేద పండితులైన అర్చకులు దుపదీప నైవేద్య అర్చకులు తీర్మానం చేసి ప్రకటించారు. కోటిలింగాల ఆలయ అర్చకులు బోడవెల్లి సంజీవ్, మొగిలి పాలెం నాగరాజు, కాండూరు ఆచారి, ఎనుగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తండాలకు బిటీ రోడ్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి





**తరిగొప్పుల అక్టోబరు9 (ప్రజామంటలు):** తండాలకు రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎస్టీ ట్రైబల్ మినిస్టర్ సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకెళ్లి తండాలకు బిటి రోడ్లు మంజూరు చేయవలసినదిగా కోరారు. అందులో బాగాంగా జగ్గయ్యపేట, నుండి భోజ్యా తండా వరకు, బిల్యా తండా నుంచి అంకుశాపూర్ వరకు, అంకుశాపూర్ నుండి కొండాపూర్ వరకు, ఎస్టీ ట్రైబల్ నిధుల నుండి మంజూరు చేసి త్వరలోనే రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తెలిపారు. అడగగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి, మంత్రి సత్యవతి రాథోడ్ కి అర్జుల సుధాకర్ రెడ్డి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

8
మంగళవారం-10
అక్టోబర్ - 2023
ప్రజా మంటలు

# నేటి (సోమవారం) నుంచి ఎన్నికోడ్ వర్తిస్తుంది

**నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్**
**నవంబర్ 10 వరకు నామినేషన్ల స్వీకరణ**
**నవంబర్ 13 న నామినేషన్ల పరిశీలన**
**నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు**
**మీడియా సెంటర్ ప్రారంభం.. నవంబర్ 30వ తేదిన ఎన్నికలు**
**డిసెంబర్ 3వ తేదిన కౌంటింగ్ నిర్వహణ**
**జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**




**జనగామ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో వచ్చినందున నేటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్. శివలింగయ్య అన్నారు. జిల్లాలో ఘన్‌పూర్-99, జనగామ-98, పాలకుర్తి-100, నియోజకవర్గాలకు నవంబర్ 30న సార్వతిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్ ప్రకటించిన్నందున తక్షణమే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలు అవుతున్నందున సోమవారం కలెక్టరేట్ నందున మీడియా సెంటర్ ను ప్రారంభించిన పిదప అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని లతో కలిసి ప్రాతికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ఈ రోజు నుండి అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిర్వహించాల్సివస్తే తప్పనిసరిగా ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల అనుమతులు పొందాలని తెలిపారు. ఇప్పటి నుండి కలెక్టరేట్ నందు 24/7 కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, సోషల్ మీడియా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. ఇప్పటి నుండి మూడు నియోజకవర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , వీడియో సర్వేలెన్స్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. నవంబర్ 3వ తేది నుండి ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు ఏర్పాలు అవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 7 లక్షల 16 వేల 320 మంది ఓటర్లు ఉన్నారని ఇందుకు గాను 861 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని ఇందులో 358787 స్త్రీలు, 357514 పురులు, 19 ట్రాన్స్ జెండర్స్, 438 సర్వీసు ఓటర్లు, 17 మంది ఎన్ఆర్ఐ ఎలక్టర్స్ ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఉప ఎన్నికల అధికారి (డిఈఓ) , జనగామ కు రెవెన్యూ డివిజనల్ అధికారి, మురళికృష్ణ, ఘన్‌పూర్ కు రెవెన్యూ డివిజనల్ అధికారి రామూర్తి, పాలకుర్తికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లు రిటర్నింగ్ అధికారుల వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో 80 సంవత్సరాలు నిండి ఓటర్లు 14289 మంది, పిడబల్యూడి వోటర్స్ 15928 ఉన్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మహిళలకు 5 , యువతకు 1 , వృద్ధులకు 1 చొప్పన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 861 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 407 సమస్యాత్మక, 454 పోలింగ్ నార్మల్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలలో పోలీసు బందోబస్త్ తో పాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు. జిల్లా పరిహద్దుల్లో చెక్క్ పోస్టులు, ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో సార్వతిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్స్లు, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే పలుధపాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామని జిల్లాల ఎన్నికల అధికారి తెలిపారు.

## నామినేట్ పదవులతో సమస్య సద్దుమణిగేనా?

**జనగామలో జోరుగా చర్చ?**






**జనగామ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** నామినేట్ పదవుల వల్ల ఎమ్మెల్యేలు,ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య సంతృప్తి పరిచినట్లేనా, సమస్య సద్దుమణిగినట్లేనా అనే చర్చ జనగామ జిల్లాలో జోరుగా సాగుతుంది. జనగామ జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 115 స్దానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. పాలకుర్తి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘన్‌పూర్ కడియం శ్రీహరి, జనగామ అభ్యర్ధి ప్రకటన పెండింగ్‌లో పెట్టిన విషయం విదితమే. జనగామలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థుల మార్పు అనివార్యం అని భావించిన అధిష్టానం. డాక్టర్ తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి చెక్ పెట్టారు. కడియం శ్రీహరి పై రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అనేకమైన ఆరోపణలు చేశారు. విమర్శల పరంపర వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు, వ్యతిరేకత వస్తుందని భావించిన అధిష్టానం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజీ ఫార్మా కుదిరించి ఇరువురికి నామినేట్ పోస్టులు ఇవ్వడానికి సన్నాహాలు చేసి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, రైతు బందు సమితి రాష్ట్ర అధ్యక్షులు గా డాక్టర్ తాటికొండ,ఆది,సోమవారల్లో పదవి భాద్యతలు స్వీకరించారు. ఇలా సంతృప్తి చెందారని భావించిన క్రమంలో ఆదివారం ముత్తిరెడ్డి యాదగిరి బిఆర్ఎస్ అభ్యర్ధి గా జనగామ బరిలో నేనే ఉంటానని ప్రకటించారు. జనగామ ప్రజల ఆశీస్సులతో ఎన్నికలలో తానే పోటి చేస్తానని ఒక పత్రికతో (ప్రజామంటలు కాదు) ప్రత్యేకంగా ఆదివారం రాత్రి మాట్లాడుతూ చెప్పారు. అలాగే ఆదివారం డాక్టర్ తాటికొండ రాజయ్య మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పరిస్థితులు చూస్తుంటే తాను నియోజకవర్గానికి రావాల్సిన అవకాశం లేదని, నియోజకవర్గంలో కష్టమైన పరిస్థితులు నడుస్తున్నాయన్నారు. డప్పు కొట్టాలన్నా, ఫ్లెక్సీలు కట్టాలన్నా, కోలాటమాడాలన్నా భయపడుతున్నారని అన్నారు. ఎందుకు అభద్రత భావంలో ఉన్నారో అర్ధం కావట్లేదన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికలలో పార్టీ తరపున బరిలో ఉండే అభ్యర్థికి కొంత కష్టమేనని, ఇదంతా చాయ్ కప్పులో తుఫాను లాంటిదని, అధిష్టానం అన్ని చూసుకుంటుంది అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## మరోసారి మెగా ఆఫర్ పట్టేసిన బుట్టబొమ్మ.. ?




బుట్టబొమ్మ పూజా హెగ్డే కెరీర్ ప్రస్తుతం అగమ్య గోచరంగా ఉంది అంటే అతిశయోక్తి కాదు. రెండేళ్లుగా ఈ భామకు హిట్ అన్నది లేదు. హిట్ లేకపోయినా అవకాశాలు వస్తున్నాయా..? అంటే.. వచ్చిన అవకాశాలు వచ్చినట్టే పోతున్నాయి. గుంటూరు కారం సినిమాలో పూజా తప్పుకుంది. డేట్స్ అడ్జస్ట్ చేయకపోవడంతోనే ఆమె తప్పుకుంది కానీ, వేరే ఇతర కారణాలు ఏవి లేవని గుంటూరు కారం మేకర్స్ చెప్పుకొచ్చారు. ఇక అంత డేట్స్ అడ్జస్ట్ చేయలేని బిజీగా పూజా ఏ సినిమాలు చేస్తోంది అనేది మాత్రం ఎవరికి అంతుచిక్కని విషయం. ఇక ఇవన్నీ పక్కన పెడితే.. ఎట్టేకలకు ఈ చిన్నది చాలా గ్యాప్ తరువాత పెద్ద ప్రాజెక్ట్ పట్టేసింది. మెగా ఫ్యామిలీలో మరోసారి అడుగుపెట్టింది. ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో జతకట్టింది. అన్ని బావుంది ఉంటే.. ఉస్తాద్ లో పవన్ సరసన కూడా నటించేది. కానీ, అది కుదరలేదు. ఇక అందుతున్న సమాచారం ప్రకారం.. పూజా.. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ సరసన గాంజా శంకర్ లో నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. విరూపాక్ష సినిమాతో మంచి రీ ఎంట్రీ ఇచ్చినతేజ్.. తన తదుపరి సినిమాలను ఏరికోరి ఎంచుకుంటున్నాడు. ఇప్పటికే తేజ్ చేతిలో రెండు ప్రాజెక్ట్స్ ఉన్నాయి, ఇవి కాకుండా సంపత్ నంది దర్శకత్వంలో గాంజా శంకర్ అనే సినిమాను సెట్స్ పైకి తీసుకురానున్న విషయం తెల్సిందే. ఇక ఈ సినిమాలో తేజ్ సరసన పూజా హెగ్డే నటిస్తుందని సమాచారం. అయితే ఆమె డేట్స్ ఇచ్చిన వెంటనే సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారట. మరి ఇదే కదా నిజమైతే.. అమ్మడు కెరీర్ దీనిమీదనే ఆధారపడి ఉందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పూజా మరోసారి రేస్ లోకి వస్తుందో లేదో చూడాలి.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులదే కీలకపాత్ర



**జనగామ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర విద్యార్థులదని, ఈ ఎలక్షన్స్ లో కూడా విద్యార్థి,యువకులకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడించి తెలంగాణ ఇచ్చిన పార్టీని గెలుపించుకొని భవిష్యతుని కాపాడుకుందని ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అన్నారు. సొమవారం కళాశాల కమిటీ ఏర్పాటులో భాగంగా జనగామ ఏకశిలా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రెసిడెంట్ కీర్తి ప్రియ, వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి, మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనిజ,లింగ నాయక్, కార్యదర్శిగా కార్తిక్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండల అధ్యక్షులు ధీరజ్ , జనగామ టౌన్ అధ్యక్షులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గేటుకు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**జనగామ అక్టోబర్ 09 (ప్రజామంటలు):** జనగామ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ అంబేద్కర్ చౌరస్తా నుంచి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ముట్టడించారు. ఎమ్మెల్యే లేకపోవడంతో క్యాంప్ ఆఫీస్ గేటుకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మీడియాతో ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వివిధ జిల్లాలలో ముందస్తు అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం లో ముట్టడికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తరుణ్ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారని, వెంటనే విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల చందు మోహన్, గుర్రం శశిధర్, వజ్ర శ్రీకాంత్, వాంగుడోదు హుస్సేన్, శ్రీకాంత్, సాగర్, సూర్య, రాజకుమార్, దివ్య, అఖిల పాల్గొన్నారు.

## కాజల్ అందాల ప్రదర్శన



పెళ్లి తర్వాత కాజల్ తెలుగులో బాలయ్య సరసన భగవంత్ కేసరి అనే సినిమాలో హీరోయిన్‌గా చేస్తోంది. ఈ సినిమాలో అర్జున్ రాంపాల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది.శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. దసరాకు విడుదలకానుంది. కాజల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 60వ సినిమాకి సత్యభామ పేరు ఖరారు చేశారు. ఈ సినిమాని ఔరం ఆర్ట్స్ నిర్మిస్తోంది. అయితే ఈరోజుల్లో 60 చిత్రాలు పూర్తి చెయ్యడం అంటే మాటలు కాదనే చెప్పొచ్చు. 'లక్ష్మీ కళ్యాణం' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ తెలుగు, హిందీ, తమిళ చిత్రాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. కాజల్ ప్రస్తుతం ఇండియన్2 మూవీ లో నటిస్తుంది. స్టార్ డైరెక్టర్ శంకర్ షణ్ముఖం దర్శకత్వం వహించిన ఈ చిత్రం పై కాజల్ అగర్వాల్ ఎన్నో ఆశలు పెట్టుకుంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌ను జరుపుకుంటోంది. ఈ సినిమా వచ్చే సంక్రాంతికి విడుదలకానుందని తెలుస్తోంది. దీంతో పాటు కాజల్ తెలుగులో ఆచార్య తర్వాత బాలయ్య సినిమాలో నటిస్తోంది కాగా ఈ సినిమాలో కాజల్ నటించడానికి భారీగా డిమాండ్ చేసిందట. ఆమె అడిగిన మొత్తాన్ని కూడా ఇవ్వడానికి నిర్మాతలు రెడీ అయ్యారట. ఈ సినిమాలో నటించడానికి కాజల్‌కు 4 కోట్ల రెమ్యూనరేషన్ ఇస్తున్నట్లు సమాచారం. చూడాలి మరి ఈ వార్తల్లో నిజం ఎంతో.. ఇక ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరాకు విడుదలకానుంది. ఇక కాజల్, శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా వస్తున్న ఇండియన్ 2లో కీలకపాత్రలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మొదలై, కొన్నాళ్లు షూటింగ్ జరుపుకుని ఆగిపోయింది. ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లినప్పటీ నుంచి ఏదో ఒక రూపంలో అవాంతరాలు వచ్చి పూర్తికాకుండా పోయింది. ఈ సినిమా కొంత భాగం షూటింగ్ జరిగిన తరువాత.. సెట్లో ప్రమాదం జరగడం.. ఆ తర్వాత నటుడు వివేక్ మృతి, దీనికి తోడు దర్శకుడు శంకర్‌కు, లైకా ప్రొడక్షన్స్ మధ్య అభిప్రాయ భేదాలు రావడం ఇలా కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు అన్నట్లు.. అనేక కారణాల వల్ల ఈ సినిమా షూటింగ్ ఆగింది. ఇక ఆ తర్వాత కొన్నాళ్లకు శంకర్.. రామ్ చరణ్‌తో ఓ సినిమాను స్టార్ట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్‌ను జరుపుకుంటోంది. ఇక ఆ సినిమా అలా ఉండగానే శంకర్ భారతీయుడు2 కూడా రెస్యూమ్ చేశారు.. ఈ సినిమా 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాలో కమల్ హాసన్, కాజల్‌లతో పాటు రకుల్ ప్రీత్ సింగ్, సిద్దార్థ్, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతికి విడుదలకానుంది. చందమామ కాజల్ తన అందచందాలతో పాటు నటనతో కొన్నాళ్లపాటు తెలుగులో అలరించారు. ఇక ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చిన కాజల్ ప్రస్తుతం సినిమాలకు విరామం ఇచ్చారు. అయితే ఆమె చిరవగా చిరంజీవి ప్రధాన పాత్రలో వచ్చిన ఆచార్యలో నటించారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా చేశారు. అయితే ఆమె నటించిన ఆ పార్ట్‌ను దర్శక నిర్మాతలు తొలగించారు.

## పాన్ ఇండియా మూవీగా జోజు జార్జ్ "ఆంటోని"..

పలు మలయాళ సినిమాలతో జోజు జార్జ్ తెలుగు వారికి సైతం దగ్గరయ్యాడు. నేరుగా తెలుగు సినిమాలు చేయకపోయినా ఆయన చేసిన పలు మలయాళ సినిమాలు తెలుగులో డబ్ అయి ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. అలా ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయం అయ్యారు. ఇక ఆయన ప్రధాన పాత్రలో ఆంటోని అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మలయాళం, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో నవంబర్ 23న విడుదల కాబోతోంది. ఐయిన్స్టిన్ మీడియా, నెస్టల్ స్టూడియో %డ% అల్ట్రా మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై జోజు జార్జ్, కల్యాణి ప్రియదర్శన్ , చెంబన్ వినోద్ జోష్, నైలా ఉష ప్రధాన పాత్రల్లో ఈ సినిమాలో నటించారు. ఈ సినిమాకు జోషి దర్శకుడు కాగా ఐయిన్స్టిన్ జాక్ పాల్ నిర్మాతగా వ్యవహరించారు. బ్లడ్ రిలేషన్స్ తో కూడిన ఎమోషనల్ జర్నీ ఆంటోని అని చెబుతూ ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ లభించింది. ఇక ఈ సినిమా నుంచి టీజర్ ను దసరా సంధర్భంగా అక్టోబర్ 19న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా హీరో జోజు జార్జ్ మాట్లాడుతూ గతంలో నేను దర్శకుడు జోషి దర్శకత్వంలో చేసిన పోరింజు మరియం జోస్ నటుడిగా నాకు మంచి గుర్తింపు తెచ్చింది.

## రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



# ఇరాక్‌లో బతికేపల్లి వాసి అదృశ్యం..

**అక్టోబర్ 5న ఇంటికి వచ్చేందుకు సిద్దం.. 3న అర్ధరాత్రి నుండి అదృశ్యం**
**ఆచూకీ కోసం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాసిన డా. చాంద్ పాషా**



**జగిత్యాల అక్టోబర్ 09 (ప్రజామంటలు):** పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామానికి చెందిన ఐలేని శ్రీనివాస్ రెడ్డి 2018లో ఉపాధి నిమిత్తం ఇరాక్ దేశానికి వలస వెళ్లాడు. నాటినుండి అక్కడే ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి అనారోగ్య రీత్యా ఇంటికి వచ్చేందుకు తన భార్యతో పలుమార్లు ఫోన్లో మాట్లాడాడు. ఇరాక్ లో సన్నిహితులు స్నేహితులకు కొంత మొత్తం శ్రీనివాస్ రెడ్డి అప్పు ఇవ్వగా తన అప్పు తిరిగి చెల్లించాలని కోరితే పలువురు తనపై దాడి చేశారని భార్యతో ఫోన్లో మొరపెట్టుకున్నట్టు తెలిసింది. దీంతో బార్య సలహా మేరకు ఇంటికి తిరిగి వచ్చేందుకు తన రూమ్మేట్లతో మాట్లాడి అక్టోబర్ 3న విమాన టికెట్టు బుక్ చేసుకుని, 5న ఇంటికి వచ్చేందుకు సిద్ధం కాగా, 3న అర్ధరాత్రి నుండి శ్రీనివాస్ రెడ్డి అదృశ్యమయ్యాడు. 5న భర్త శ్రీనివాస్ రెడ్డి ఇంటికి తిరిగి వస్తానని చెప్పి రాకపోవడంతో భార్య సుజిత శ్రీనివాస్ రెడ్డి ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో ఆందోళన చెందిన ఆమె శ్రీనివాస్ రెడ్డి స్నేహితులకు ఫోన్ చేసి మాట్లాడగా 3న అర్ధరాత్రి నుండి శ్రీనివాస్ రెడ్డి కనబడడం లేదని చెప్పారని ఆందోళన చెందింది ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి భార్య సుజిత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని సంప్రదించి తన భర్త ఆచూకీ కనుగొనేలా చేయాలని కోరగా, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ చాంద్ పాషా కు సూచించగా శ్రీనివాస్ రెడ్డి వివరాలు సేకరించాడు. శ్రీనివాస్ రెడ్డి స్నేహితుడు పవన్ తో డాక్టర్ మాట్లాడి పూర్తి వివరాలు సేకరించి అదృశ్య సంఘటనకు సంబంధించిన సాక్షాలు ఆధారాలు సంపాదించి, న్యాయ సలహా తో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ కి చాంద్ పాషా లిఖితపూర్వకంగా ఈమెయిల్ ద్వారా సమాచారం అందించి, ఫిర్యాదు చేశారు. విదేశాల్లోని జైళ్లలో మగ్గుతున్న భారతీయులను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ను డాక్టర్ చాంద్ పాషా కోరారు. ఆచూకీ కోసం విదేశీ వ్యవహారాల శాఖా మంత్రిత్వ శాఖకు పీ సీసీ ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ చాంద్ పాషా లేఖ రాశారు. స్పందించిన విదేశీ వ్యవహారాల శాఖ ఇరాక్ లోని భారత రాయబార కార్యాలయానికి శ్రీనివాస్ రెడ్డి అదృశ్యానికి సంబంధించిన సమాచారం అందించింది. ఈ విషయాన్ని డాక్టర్ చాంద్ పాషా బాధిత కుటుంబం ఇంటికి బతికేపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆచూకీ వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఆందోళన చెందవద్దంటూ శ్రీనివాస్ రెడ్డి భార్యను ఓదార్చారు. తెలంగాణ సెల్ ఎన్ఆర్ఐ సెక్షన్ ఆఫీసర్ చిట్టిబాబు తో మాట్లాడి లేఖ రాసినట్లు చాంద్ పాషా తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com